


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 167, పేజీలు - 08
గురువారం, నవంబర్ 27, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




ఐబొమ్మ కేసులో

## బిగ్ ట్విస్ట్


**- రవి సినిమాలు పైరసీ చేయలేదని తేల్చిన పోలీసులు!**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సినిమా పరిశ్రమకు సవాలుగా మారిన ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ కేసులో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్ తర్వాత ఈ కేసులో ఊహించని మలుపులు చోటుచేసుకున్నాయి. ఇమ్మడి రవి నేరుగా సినిమాలను పైరసీ చేయకపోయినా బెట్టింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు ఎలా సంపాదించాడు అనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేరుగా సినిమాలను పైరసీ చేయకుండా ఇతర వెబ్‌సైట్ల నుంచి కొనుగోలు చేసి ఆ పైరసీ ప్రింట్లను ఎన్‌హాన్స్ చేసి ఐబొమ్మ, బప్పం సహా పలు వెబ్‌సైట్లలో

2లో..

## లోకల్ వ్యూహం




**స్థానిక సమరానికి సై అంటున్న ప్రధాన పార్టీలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు వేళయింది. వరసగా పంచాయతి, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. జీహెచ్ఎంసీలో పై చేయి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ ను ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసింది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరించడమే కాకుండా వార్డుల సంఖ్య కూడా పెరగనుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం లభించింది. ఈసారి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను హస్తగతం చేసుకునేందుకు అవసరమైన వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుంది.

### జీహెచ్ఎంసీని హస్తగతం చేసుకునేందుకు..

ఇక పంచాయతీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు వీలుగా కాంగ్రెస్ ఇప్పటికే అనేక వరాలు ప్రకటించింది. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీని ప్రారంభించింది. ప్రధానంగా మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకుని ఈ నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే తీసుకుందని చెప్పాలి. దీంతో పాటు అనేక జిల్లాలకు సంబంధించిన కీలకమైన ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికల వ్యూహంలో భాగంగానే లోకల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాలు తీసుకుందని అనుకోవచ్చు.

### బీఆర్ఎస్, బీజేపీ కూడా..

బీఆర్ఎస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతుంది. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఆయన వరసగా ఇక నియోజకవర్గాల స్థాయి పర్యటనలు చేపట్టనున్నారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు ఇప్పటికే కేటీఆర్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకున్నారు. త్వరలోనే ఆయన టూర్ షెడ్యూల్ ను వెలువరించే అవకాశాలున్నాయి. బీజేపీ కూడా స్థానిక

2లో..

నాకు పదవి ముఖ్యం కాదు..

## పార్టీయే ముఖ్యం

- ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదన్న డీకే శివకుమార్
- పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టీకరణ
- అధికార మార్పిడిపై సరైన సమయంలో పార్టీయే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి
- కాంగ్రెస్‌లో వ్యక్తి పూజ కాదు.. పార్టీ పూజ మాత్రమే ఉంటుందని వ్యాఖ్య



బెంగళూరు (ప్రశ్న న్యూస్) కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలు, భవిష్యత్ వ్యూహాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నాకు ముఖ్యమంత్రి పదవి గానీ, మరే ఇతర ఉన్నత పదవి గానీ ముఖ్యం కాదు. పార్టీలోని ప్రతి ఒక్కరితో

2లో..

42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి,

## 17 శాతానికి తగ్గించారు

**- రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై రాహుల్ స్పందించాలని డిమాండ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఉన్న 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రిజర్వేషన్ల తగ్గింపు, ప్రజాధనం దుర్వినియోగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని రాహుల్ గాంధీ అన్నారని, కానీ ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని విమర్శించారు. కేటీఆర్ బుధవారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అంటేనే పత్తి పంటకు, అజంజాహీ మిల్లుకు పేరుగాంచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లా పూర్వవైభవం కోల్పోయిందని అన్నారు. అలాంటి వరంగల్ జిల్లాలో కేసీఆర్ అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశారని తెలిపారు.

2లో..

## ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్

**- తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగాల వృద్ధిలో మైలురాయి**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సాఫ్రాన్ నెలకొల్పుతున్న ఎల్ఈఏపీ ఇంజిన్ ఏంఆర్ఓ సెంటర్ ను ఆన్ లైన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. రఫేల్ విమానాల్లో ఉపయోగించే ఏం88 ఇంజిన్ కోసం ఏర్పాటు చేస్తున్న కొత్త ఏంఆర్ఓ యూనిట్‌కు శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. బెంగళూరు- హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ముఖ్యమం రేవంత్ రెడ్డి భారత ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు.

### హైదరాబాద్‌లో ఏరోస్పేస్ వృద్ధిలో మైలురాయి

హైదరాబాద్‌లో సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్

2లో..

రాష్ట్రంలో గుంతలు లేని

## రోడ్లే కనిపించాలి

- ఏపీ-లింక్ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశం
- రోడ్ల నిర్మాణంలో నాణ్యత, ఇంజనీర్లకు జవాబుదారీతనం తప్పనిసరి
- పనుల పర్యవేక్షణకు డ్రోన్లు, శాటిలైట్ టెక్నాలజీ వినియోగించాలని సూచన



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని రహదారులను గుంతలు లేకుండా (పాత్ హోల్ ఫ్రీ) తీర్చిదిద్దడమే ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతాంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ-లింక్) ను ఆర్థికంగా బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రహదారులు, భవనాల

2లో..

గ్రామాలకు పల్లెపండుగ

## 2.0 తీసుకొచ్చిన పవన్

**- రూ. 6787 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**



అమరావతి (ప్రశ్న న్యూస్) 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడుతూ పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు

2లో..

## పంచాయితీ ఎన్నికల వేళా బిగ్ ట్విస్ట్

**- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో రిజర్వేషన్ల కేటాయింపుపై పలువురు గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించడం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. బీసీ జనాభాకు తగిన రిజర్వేషన్లు దక్కలేదంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించలేదని ప్రభుత్వం జారీ చేసిన జీఓ 46 నిబంధనలకు విరుద్ధంగా రిజర్వేషన్లు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. దీంతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలైన వెంటనే రిజర్వేషన్ల కేటాయింపులపై

2లో..

గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ,

## ఏర్పాట్లపై సమీక్ష

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నామన్న సీఎం
- ఆహ్వానం పలకాల్సిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచన
- ఆహ్వానితులకు ఎక్కడా లోటు రానీయకూడదన్న ముఖ్యమంత్రి
- ఒక్కో ఈవెంట్ బాధ్యతను ఒక్కో అధికారికి అప్పగించాలని ఆదేశం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సదస్సు ఏర్పాట్లపై

2లో..

చంద్రబాబుకు రైతుల ఉసురు

## తగులుతుంది

**- జగన్ తీవ్ర వ్యాఖ్యలు**

- కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్
- టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన
- 18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. బుధవారం తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. గత 18 నెలల కాలంలో

2లో..

# ఐబొమ్మ కేసులో బిగ్ ట్విస్ట్

అప్‌లోడ్ చేశాడని తేలింది. ఇమ్మడి రవి ప్రధాన ఆదాయ వనరు సినిమాల పైరసీ కాదని తన వెబ్‌సైట్‌లో సినిమాలు చూడాలనుకునే యూజర్లను బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల లింకులను చూడమని బలవంతం చేయడమేనని పేర్కొన్నారు. లక్షల మంది యూజర్లు.. ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్‌లలో బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల యాడ్‌లను చూడటం ద్వారా కోట్లు సంపాదించాడని తెలిపారు. ఐబొమ్మ ద్వారా ఇమ్మడి రవి రూ. 20 కోట్లు ఆర్జించినట్లు పోలీసులు గుర్తించారు. అందులో రూ. 17 కోట్లను విదేశాల్లో విలాసవంతంగా తిరగడానికి ఖర్చు చేశాడని మిగిలిన రూ. 3 కోట్లు అతని ఖాతాలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వాటిని ఫ్రీజ్ చేశారు. అలాగే హైదరాబాద్‌లో ఫ్లాట్, విశాఖలోని ఆస్తులను సీజ్ చేశారు.

సినిమా ఇండస్ట్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నికల్ ఆధారాలతో విచారణను మొదలుపెట్టారు. డొమైన్ రిజిస్ట్రేషన్ వివరాలు లభించిన తర్వాత విదేశీ కంపెనీ నోడల్ ఆఫీసర్‌కు మెయిల్ చేయగా అది నేరుగా రవికే చేరిందని తెలిపారు. పోలీసులు తన కోసం ప్రయత్నిస్తున్నారని తెలిసినా సినిమాలు పైరసీ చేస్తున్నట్లు మీ వద్ద ఏం ఆధారాలున్నాయంటూ అతడు పోలీసులనే ప్రశ్నించాడు. కొన్నిరోజులు సైలెంట్‌గా ఉండటంతో తాను పోలీసులకు దొరకను అనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చాడని అప్పుడే సైబర్ క్రైమ్ పోలీసులు రెయిన్‌బో విస్తా అపార్ట్‌మెంట్‌లో చిక్కాడు.

# లోకల్ వ్యూహం

సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఈరోజు బీజేపీ ముఖ్యనేతలతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమావేశం నిర్వహించారు. లోకల్ ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచారం వంటి వాటిపై రామచందర్ రావు నేతలతో చర్చించారు. మొత్తం మీద మరో మూడు నుంచి నాలుగు నెలలు తెలంగాణలో ఎన్నికల హీట్ ఉండనుంది.

## నాకు పదవి ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం

కలిసికట్టుగా పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే ప్రధానం" అని శివకుమార్ అన్నారు. అధికార పంపకాల గురించి ఏవైనా చర్చలు జరిగితే, అవి పార్టీ నాలుగు గోడల మధ్యే జరుగుతాయని, సరైన సమయంలో పార్టీ అధిష్ఠానమే సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తి పూజలకు తావులేదని, ఇక్కడ పార్టీకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, తాను సామూహిక నాయకత్వాన్ని నమ్ముతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ అంతర్గత విషయాల గురించి బీజేపీ, జేడీఎస్ నేతలు బహిరంగంగా మాట్లాడాల్సిన అవసరం లేదని, ముందు వారి సొంత సమస్యలను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. "కాంగ్రెస్‌లో ఉన్నది ఒకే వర్గం, అది 'కాంగ్రెస్ వర్గం' మాత్రమే. కష్టకాలంలో పార్టీ నాకు అండగా నిలిచింది. నా గురించి ప్రతిపక్ష నేతలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. నేను పక్కా కాంగ్రెస్ వాదిని" అని ఆయన అన్నారు. రానున్న 2028, 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే వ్యూహంపై సీనియర్ నేత, ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహొళితో చర్చించినట్లు శివకుమార్ వెల్లడించారు. సతీశ్ జార్కిహొళి పార్టీకి ఒక పెద్ద ఆస్తి అని, తామిద్దరం కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. "ఈ విజయం కోసం నేను ఒక్కడినే కష్టపడలేదు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య నాయకత్వంలో, ఎమ్మెల్యేలందరి సమష్టి కృషితో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ విజయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన వివరించారు. ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ చేసిన "శివకుమార్ వొక్కలిగలకు నాయకుడు కాదు" అనే వ్యాఖ్యపై స్పందిస్తూ, "నేను వొక్కలిగ నాయకుడినని ఎప్పుడూ చెప్పుకోలేదు. నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని. కాకపోతే, ఆ కులంలో పుట్టానన్నది వాస్తవం. మనం కులానికి, మతానికి దూరంగా ఉండాలనుకున్నా, అవి మనల్ని వదిలిపెట్టవు" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.

## 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి 17 శాతానికి తగ్గించారు

వరంగల్‌కు మళ్లీ టెక్స్‌టైల్ హబ్ గుర్తింపు తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను విక్రయించి, రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎంగా చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ఫార్మా పరిశ్రమను తరలించడానికి ఫార్మా సిటీని తమ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని మండిపడ్డారు. దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

# చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిపడ్డారు. అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి

(ఆర్ అండ్ బీ) శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఏపీ-లింక్ సంస్థ ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. దానిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఆర్ అండ్ బీ శాఖకు వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని ఏ మేరకు వినియోగించుకోవచ్చో పరిశీలించాలి. లాజిస్టిక్స్ రంగంలోకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తే సంస్థ బలపడుతుంది. తద్వారా రాష్ట్రంలో రహదారుల నెట్‌వర్క్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను అద్భుతంగా తీర్చిదిద్దవచ్చు" అని దిశానిర్దేశం చేశారు.

### నిర్మాణంలో నాణ్యత, జవాబుదారీతనం ముఖ్యం

రోడ్ల నిర్మాణం, నిర్వహణలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. "నాణ్యతలో రాజీపడే కాంట్రాక్టర్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు కూడా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలి. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే కనిపించాలి" అని ఆయన అన్నారు. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన పనులు కేవలం 10-15 శాతం మాత్రమే పూర్తి కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, ఇటీవల ఆమోదం పొందిన పనులను వచ్చే నెల నుంచి ప్రారంభించాలని, పెండింగ్‌లోని పనులన్నీ వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

### పర్యవేక్షణకు ఆధునిక టెక్నాలజీ

రహదారుల పరిస్థితిని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. "అవసరమైతే డ్రోన్లు, లైడార్ సర్వే, శాటిలైట్ సర్వేల ద్వారా రోడ్ల పరిస్థితిని, పనుల నాణ్యతను పరిశీలించాలి" అని తెలిపారు. మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల పునరుద్ధరణ పనులను వెంటనే పూర్తి చేయాలని, పీపీపీ విధానంలో చేపట్టే రోడ్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. వైట్ టాపింగ్ రోడ్ల నిర్మాణంపై పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు.

రాష్ట్ర రహదారులతో పాటు జాతీయ రహదారుల పనుల్లోనూ జాప్యం జరగకుండా చూడాలని, భూసేకరణ వంటి అంశాల్లో కేంద్రానికి పూర్తి సహకారం అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. "ప్రజాప్రతినిధులంతా 'స్టేట్ ఫస్ట్-డెవలప్‌మెంట్ ఫస్ట్' అనే విషయాన్ని గుర్తించి పనిచేయాలి" అని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆర్ అండ్ బీ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్

ఇంజిన్ సర్వీసెస్ ఇండియా కొత్త సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణపై పూర్తి నమ్మకంతో హైదరాబాద్‌ను తమ కార్యకలాపాలకు ఎంచుకున్న సఫ్రాన్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కొత్త సదుపాయం తెలంగాణ ఏరోస్పేస్, రక్షణ రంగాల వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశంలోనే ఎల్ఈఏపీ ఇంజిన్ల కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (ఎంఆర్ఓ) సెంటర్ కావడం విశేషం. రూ.1,300 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సదుపాయం ద్వారా 1,000 మందికి పైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లకు ఉపాధి లభించడంతో పాటు, మన స్థానిక ఎంఎస్ఎంఈలు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కూడా కల్పిస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. సఫ్రాన్‌కు చెందిన ఎం88 మిలిటరీ ఇంజిన్ ఎంఆర్ఓ కి కూడా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ మిలిటరీ ఎంఆర్ఓ భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఉపయోగపడుతుందని తెలిపారు. హైదరాబాద్ భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా నిలవనుంది. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు చురుగ్గా పనిచేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎం.ఎస్.ఎమ్.ఈ. విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచింది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, ఎస్ఈజడ్ ల కారణంగా సఫ్రాన్, బోయింగ్, ఎయిర్‌బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి ప్రముఖ ప్రపంచ కంపెనీలు తయారీ, పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు హైదరాబాద్‌ను ఎంచుకున్నాయి. ఈ కారణంగానే హైదరాబాద్ భారతదేశంలోని ప్రముఖ ఎంఆర్ఓ, ఏరో ఇంజిన్ హబ్‌లలో ఒకటిగా రూపుదిద్దుకుందన్నారు.

ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ సాధించిన వృద్ధిని వివరిస్తూ, గత ఏడాది మన ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. కేవలం 9 నెలల్లోనే రూ.30,742 కోట్లకు చేరుకున్నాయి. మొదటిసారిగా మన ఫార్మా ఎగుమతులను అధిగమించడం విశేషం. తెలంగాణ ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి ఏరోస్పేస్ అవార్డును అందుకుంది. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం (స్కిల్లింగ్) చాలా ముఖ్యమైన ప్రమాణమని గుర్తించిన ప్రభుత్వం టాటా టెక్నాలజీస్‌తో భాగస్వామ్యం చేసుకుంది. రాష్ట్రంలోని 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతుందని' రేవంత్ రెడ్డి తెలిపారు.

### 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణం

రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలను వివరిస్తూ, 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రం ఈ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే 'తెలంగాణ రైజింగ్ 2047 %-% గ్లోబల్ సమ్మిట్' కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరినీ ఆహ్వానించారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్ నగరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సదస్సుకు కేంద్ర మంత్రులతో పాటు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితాను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆహ్వానితులకు ఎక్కడా లోటు రాకుండా చూడాలని ఆయన అన్నారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# పంచాయితీ ఎన్నికల వేళా బిగ్ ట్విస్ట్

పలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. బీసీ జనాభాకు తగిన న్యాయం జరగలేదంటూ పలువురు గ్రామస్తులు, మాజీ సర్పంచులు బుధవారం రోజున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై జస్టిస్ టి. మాధవిదేవి విచారణ చేపట్టారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను నేటికి వాయిదా వేశారు. జీవో 46 నిబంధనలకు విరుద్ధంగా రిజర్వేషన్లు ఇచ్చారని పిటిషనర్లు ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన జీఓ 46 ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని పిటిషనర్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు కేవలం 17 శాతం రిజర్వేషన్లు మాత్రమే దక్కుతున్నాయని ఇది నిబంధనలకు విరుద్ధమని ఒక పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

### సంగారెడ్డి జిల్లాలో తీవ్ర అసంతృప్తి

సంగారెడ్డి జిల్లాకు చెందిన రామసానిపల్లి మాజీ సర్పంచ్ ఆగమయ్య పిటిషన్ దాఖలు చేస్తూ సంగారెడ్డి జిల్లాలో సరైన రిజర్వేషన్ల విధానం పాటించలేదని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలు ఉండగా బీసీలకు కేవలం 117 సర్పంచ్ స్థానాలు మాత్రమే రిజర్వ్ చేశారని తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు ఇచ్చిన వివరణ ప్రకారం జిల్లాలో బీసీ రిజర్వేషన్లు కేవలం 19 శాతం మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేసి బీసీ జనాభాకు అనుగుణంగా మళ్లీ రిజర్వేషన్లు ఖరారు చేసేలా ఆదేశించాలని పిటిషనర్ హైకోర్టును అభ్యర్థించారు.

### కల్వకుర్తి రిజర్వేషన్లపై అభ్యంతరం

మరో పిటిషనర్ కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై అభ్యంతరం తెలిపారు. ఆ గ్రామంలోని వార్డులన్నింటినీ ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారని వాస్తవానికి అక్కడ ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందని పిటిషనర్ కోర్టుకు విన్నవించారు. దీంతో రాష్ట్రంలోని పలు పంచాయతీల రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. హైకోర్టు ఇచ్చే తీర్పు రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల కేటాయింపుపై తీవ్ర ప్రభావం చూపనుందని తెలుస్తోంది. ఇక ఈ పిటిషన్ల దాఖలు సందర్భంగా ప్రభుత్వం తరఫు లాయర్లు కూడా స్పందించారు. ఎస్సీ, ఎస్టీలకు సర్పంచుల రిజర్వేషన్లు 2011 జనాభా లెక్కల ప్రకారం కేటాయించామని.. స్పెషల్ జీపీ రాహుల్ రెడ్డి హైకోర్టుకు వెల్లడించారు. రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు మారుతాయని తెలిపారు. 2011 జనాభా గణనలో తప్పులు ఉన్నాయని, పిటిషనర్ తరఫు లాయర్ వాదిస్తున్నారని అయితే దానికి సమాధానం కేంద్రమే చెప్పాల్సి ఉందని రాహుల్ రెడ్డి వాదనలు వినిపించారు. రెండు వైపులా వాదనలు విన్న హైకోర్టు విచారణను నేటికి వాయిదా వేసింది.

## గ్రామాలకు పల్లెపండుగ 2.0 తీసుకొచ్చిన పవన్

టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు.

మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా

ఆదిలాబాద్, : కాసిపేట మండలంలోని సోమగూడెంలో ఓ యువతి తనను పెళ్లి చేసుకోకుండా నిరాకరిస్తున్న ప్రియుడి ఇంటి ముందు బుధవారం ధర్నా చేపట్టింది. ఈనెల 28న ప్రియుడికి వివాహం నిశ్చయం కావడంతో యువతి ఆందోళనకు దిగింది. మహిళా సంఘాలు ధర్నాకు మద్దతు తెలిపాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఇరు కుటుంబాలను సీఐ కార్యాలయానికి తరలించారు.

## నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా ఇద్దరు.. ఒకే గ్రామం, ఒకే నియోజకవర్గం

నిర్మల్, : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొజ్జు పటేల్ ఇద్దరూ ఉట్నూర్ వాసులే కావడం విశేషం. వీరిద్దరి నివాసాలు ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. ఈ నియామకం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

బోథ్, : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దె రాగిడి జాతీయ రహదారి భీమా గార్డెన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ రెడ్డికి చేతులు, కాళ్లకు గాయాలవ్వగా, ఆంజనేయులుకు తలకు తీవ్ర గాయమై రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ప్రమాదం జరిగిన 30 నిమిషాల తర్వాత కూడా 108 అంబులెన్స్ రాకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. గాయపడిన ఆంజనేయులును మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహణ




ఖానాపూర్, : నిర్మల్ లో బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నామని, మరింత బలోపేతంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాదిక్, హైమద్ అబ్దుల్ వహీద్, సిహెచ్ వినోద్ కుమార్ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ త్యాగాలతోనే రాజ్యాంగ నిర్మాణం: రంజిత్

ముథోల్, : అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగాలు, కఠోర దీక్ష కారణంగానే భారత రాజ్యాంగ నిర్మాణం రూపొందిందని తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ మినీ ట్యాంక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాణం తర్వాతనే దేశ ప్రజలు పరిపూర్ణమైన ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటటోల వెంకటస్వామి కూడా పాల్గొన్నారు.

## మృతదేహం గుర్తుపడితే సమాచారం ఇవ్వండి

కరీంనగర్, : కరీంనగర్ గ్రామీణ మండలం చెర్లబుత్కూర్ గ్రామంలోని ఒక వ్యవసాయ బావిలో సుమారు 40-45 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని పురుషుని మృతదేహం లభ్యమైంది. మృతుడు ఫుల్ టీ-షర్ట్, బెల్ట్‌తో కూడిన బ్యాగీ ప్యాంట్, కాంక్రీట్ పనికి వాడే హిల్సన్ గమ్‌బూట్స్ ధరించి ఉన్నాడు. మృతుడిని ఎవరైనా గుర్తుపట్టగలిగితే లేదా ఏదైనా సమాచారం తెలిస్తే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు కోరారు.

## సిరిసిల్ల ఆటోనగర్‌లో ప్రమాదాలు అడ్డంకులు తొలగించాలని బీజేపీ డిమాండ్

సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ లో రోడ్డుకు ఇరువైపులా జెసిబిలు, ఆటోలు, లారీలు, చికెన్ కోడి సరఫరా ఆటోలు, ఫుట్ పాత్ లపై బట్టల దుకాణాలు, ఇతర వాహనాలు నిలపడం వలన ఇటీవల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా, ఒక ఆటో స్కూటీని రాంగ్ రూట్ లో ఢీకొట్టింది. ఈ ప్రమాదాలకు కారణమైన అడ్డంకులను తొలగించాలని బీజేపీ నాయకులు కొంపెల్లి విజయ్ కుమార్, పండుగ రవి శేఖర్, రాకం రాజేష్, రమేష్, ఉపేందర్, వివేకనంద డిమాండ్ చేశారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



మానకొండూరు, : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేసి భారత రాజ్యాంగం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతర్పుల సతీష్, నాయకులు భద్రయ్య, సముద్రాల సంపత్, నర్సయ్య పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి బలవన్మరణం

చొప్పదండి, : ఆదిలాబాద్ పట్టణం భుక్తాపూర్‌కు చెందిన చౌహాన్ అంకుశ్(24) రాత్రి ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల మేరకు.. పది నెలల క్రితం ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్యపై అనుమానంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# హిందు సమాజాన్ని సుస్థిర పరిచి బలోపేతం చేయడమే రాష్ట్రీయ వానరసేన లక్ష్యం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లోక కళ్యాణార్థం రాష్ట్రీయ వానరసేన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన యాగం విజయవంతంగా పూర్తి అయ్యిందని రాష్ట్రీయ వానర సేన సభ్యులు ఆనందం వ్యక్తం చేసారు. గత మంగళవారం నాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వానరసేన



సభ్యులు, భక్తులు, ప్రతినిధులు భక్తిశ్రద్ధలతో పాల్గోన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ వానరసేన జాతీయ అధ్యక్షులు నామ్ రాంరెడ్డి మాట్లాడుతు హిందూ సమాజాన్ని సుస్థిర పరిచి బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్రీయ వానరసేన చేపడుతున్న కార్యక్రమాలను బలపరుస్తు అందిస్తున్న నిరంతర సహకారం మద్దతుకు ధన్యవాధాలు తెలిపారు. హిందుత్వ పరిరక్షణ, దేవాలయాల భూసంపద సంరక్షణ కోసం రాష్ట్రీయ వానరసేన కొనసాగిస్తున్న న్యాయ పోరాటాలకు ఇది మరింత బలం చేకూరుస్తోందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న శేఖర్ జీ మాట్లాడుతు హిందుత్వం పేరుతో అవాంఛిత వ్యాఖ్యలు చేసి సమాజాన్ని తప్పుదారి పట్టించే వారికి సద్బుద్ధి కలగాలని, అలాగే దేవాలయాల భూముల పరిరక్షణ కోసం రాష్ట్రీయ వానరసేన కొనసాగిస్తున్న న్యాయ పోరాటాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వానరసేన సంస్థ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## తెలంగాణ మన ముదిరాజ్ మహాసభకు రాజీనామా చేసిన చింతల నీలకంఠం ముదిరాజ్



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ముదిరాజులు ఎదుర్కొనే సమస్యలను వదిలిపెట్టి చాపల చెరువులు చాపల చుట్టూ రాజకీయం వాళ్లకు కావాల్సినటువంటి పదవులు చుట్టూ రాజకీయం రాజకీయాల చుట్టూ కుల సంఘాల నాయకులు తిరుగుతున్నటువంటి తరుణంలో రేపటి భవిష్యత్తు ముదిరాజుల భవిష్యత్తు ఏమిటో అని ఆలోచన చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సంఘాలు అన్ని ఏకమైన రోజే తెలంగాణలో ఉన్నటువంటి ముదిరాజులకు న్యాయం జరుగుతుంది, తెలంగాణలో న్యాయం జరగాలి అంటే ముదిరాజు నాయకులను అని చెప్పుకునే నాయకులు కుల సంఘాల నా అధ్యక్షుల దగ్గరికి వచ్చి మాట్లాడాలి కానీ కుల సంఘాల అధ్యక్షులు నాయకుల దగ్గరికి పోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా తెలంగాణలో ఉన్నటువంటి ముదిరాజుల అంతా ఏకమై మనం ఏ నాయకుల దగ్గరికి పోవాల్సిన అవసరం లేదు, ఒకేసారి అధిక జనాభా అని చెప్పుకుంటున్న ఒకే గళం ఒకే మాట అని చెప్పుకుంటున్న నాయకులు మేం ఎంతో మాకు అంత అని చెప్పుకుంటున్న నాయకులు రాజకీయంగా మనం ఎదగాలి సరే కానీ బీసీ డీ నుండి బీసీ ఏ కి పోవటానికి ఒకే ఒక మార్గం అది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజ్ బిడ్డలు చలో హైదరాబాద్ తిండి మనదే బండి మనదే సమయం మనదే అని ఒక్కసారి దృఢ సంకల్పంతో కుల సంఘాల నాయకులు ఒక పిలుపును ఇవ్వాలి ఎందుకు ఇవ్వటం లేదు బీసీడీ నుంచి బీసీఏ రావడానికి అడ్డుకుంటున్నారు. రాజకీయ నాయకులు ఎవరు ముందు తేల్చ వలసింది అది కేవలం కుల సంఘాలు అని చెప్పుకుంటున్నటువంటి కుల సంఘాల నాయకులు ఏకమై అసలు బీసీ డీ లేదా బీసీ ఏ ఇస్తరా ఇవ్వరా అని అడగాల్సిన అవసరం లేదు ముదిరాజు జాతి మొత్తం ఒకే వేదిక మీదికి వచ్చి ఏదైనా గ్రామాలలో జిల్లాలలో రాస్తారోకోలు రోడ్ల దిబ్బందన చేస్తే కాదు మనకు వచ్చేది మన హక్కు కేవలం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేయాలి లేని పక్షంలో నేరుగా సీఎం దగ్గరికి వెళ్లి మేము ఇన్ని లక్షల మంది మీటింగ్ పెడుతున్నాము మీరు మాకు బీసీ డీ నుండి బీసీ ఏ ఇస్తారా ఇవ్వరా అక్కడ డిక్లేర్ చేస్తారా లేదా అని అడిగే దమ్ము ధైర్యం ఉన్న సంఘ నాయకులు లేరు.
కాబట్టి రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నటువంటి కుల సంఘంలో ఏ పదవి ఉన్న నాకు అవసరం లేదు ఇక ఏదైనా జరగబోయేది తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం లో ఉన్నటువంటి ముదిరాజ్ జర్నలిస్టుల ద్వారానే ప్రజల్లోకి ముందుకు పోవాలని ఆలోచనతో ముదిరాజ్ కులానికి అన్యాయం జరుగుతుంది అనే ఆలోచనతో ఒక ముందడుగు వేసి తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన చింతల నీలకంఠం ముదిరాజ్ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో కనీసం 36 సంఘాలు ఎనిమిది జేఏసీలు ఉన్నాయి మరి ఇన్ని రోజుల నుంచి ఏం చేస్తున్నారు ఈ సంఘ నాయకులు ఎవరి స్వార్థం వాళ్ళు చూస్తూ చేస్తూ వస్తూనే ఉన్నారు వీళ్ళ మనుగడ కోసం సంఘాలను నడుపుతున్నారు. ఏకంగా నేడు రాష్ట్రంలో బీసీ డీ కొరకు మాట్లాడటం వేదికల పైనే కానీ దాని యొక్క కార్యచరణ కేవలం ఒకే ఒక విధంగా చేస్తే అవుతుంది అది రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ముదిరాజు బిడ్డ హైదరాబాదు నగరాన్ని దిగ్బంధన చేయాలి లేదా సీఎం ను ముఖ్యఅతిథిగా పిలిచి ఆ సభలో అతని ద్వారా చెప్పించాలి ఆర్డినెన్స్ జారీ చేయాలి అనేది ఆలోచన మన నాయకులకు లేదు కాబట్టి ఆ కార్యచరణ చేయడానికి రేపటి మన ముదిరాజు జర్నలిస్టులు అందరం ఏకం కావాలి అని ఆలోచనతో రాజీనామా చేయడం జరిగింది,

## లాటీచార్జీ ఘటనపై రాష్ట్రీయ వానర సేన వాగ్మూలం




**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ పరిధిలోని కుమ్మరిగూడ ప్రాంతంలోని ముత్యాలమ్మ దేవాలయం వద్ద భక్తులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్ ఘటనపై రాష్ట్రీయ వానరసేన తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. భక్తుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఈ ఘటనపై రాష్ట్రీయ వానరసేన నేతృత్వంలో మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు నమోదు చేయగా విచారణలో భాగంగా బుదవారం నాడు ఈ కేసు కమిషన్ ముందుకు రావడంతో, రాష్ట్రీయ వానరసేన తమ వాగ్మూలాన్ని సమర్పించిందని రాష్ట్రీయ వానరసేన సభ్యులు తెలిపారు.

# పార్టీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

## – రాజకీయ పార్టీ ఏర్పాటుపై స్పందించిన కవిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజకీయ పార్టీ ఏర్పాటుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, అయితే మహిళల నుంచి పార్టీ పెట్టాలనే డిమాండ్ ఎక్కువగా వస్తోందని ఆమె అన్నారు. పార్టీ అనేది ఎప్పుడైనా పెట్టవచ్చు కానీ, ప్రజల సమస్యలు తీర్చేలా ఏ పార్టీ అయినా ఉండాలని వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి నివేదిక ఇంత తప్పులతడకగా ఉంటే బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ గురించి తాను మాట్లాడనని, తాను మాట్లాడితే వారు బద్నాం చేస్తారని విమర్శించారు. జాగృతి నుంచి మాత్రం తాము ఒక నిర్ణయానికి వచ్చామని, అత్యధిక గ్రామాల్లో బీసీలు నామినేషన్లు దాఖలు చేసేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో బీసీ అభ్యర్థులు గెలిచేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు. బీసీ జేఏసీ, బీసీ హక్కుల కోసం పోరాడేవారి కార్యక్రమాల్లో తాము పాల్గొంటామని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ గద్దెలు ఉన్నంత కాలం బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు, పార్టీలు మేల్కొనాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గడానికి మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కారణమని ఆమె ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## కేసులు పెట్టిందనే కోపంతోనే భార్య హత్య

హుజూరాబాద్, : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాముపపల్లిలో చింతకుంట్ల సుకృత(49) అనే మహిళ ఇటీవల పొలం వద్ద మంటల్లో కాలిపోయి మృతిచెందిన ఘటనకు సంబంధించి పోలీసులు మృతురాలి భర్తను అరెస్టు చేశారు. పథకం ప్రకారమే భార్యను హత్య చేసినట్లు భర్త మహిపాల్‌రెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ మాధవి వివరాలు వెల్లడించారు. ఏసీపీ కథనం ప్రకారం.. గతంలో భూములకు సంబంధించి మొదటి భార్య సుకృత పెట్టిన కేసులు విచారణకు వస్తుండటంతో ఆమెను మహిపాల్‌రెడ్డి హత్య చేయాలనుకున్నాడు. ఈనెల 22న బావి వద్ద భూమి చదును చేసే క్రమంలో సుకృతకు మహిపాల్‌రెడ్డికి ఘర్షణ జరిగింది. బావి వద్ద ముందే దాచిన పెట్రోలును ఆమెపై పోసి నిప్పంటించాడు. సగానికి పైగా కాలిన గాయాలతో ఆమె కొంతదూరం పరుగెత్తి కిందపడి మృతిచెందారు.

## విద్యుత్తు ఉత్పత్తి కేంద్రానికి పచ్చజెండా

వేములవాడ, : సుదీర్ఘ కాలంగా రామగుండం ప్రాంత ప్రజల పోరాటాలు, ఉద్యమాలు ఫలించాయి. ఈ ప్రాంతంలో 800 మెగావాట్ల జెన్‌కో విద్యుత్తు కేంద్రం ఏర్పాటుకు మంత్రివర్గ ఆమోదం లభించింది. ఆరు దశాబ్దాల క్రితం రామగుండంలో జెన్‌కోకు చెందిన ఏ, బీ స్టేషన్‌లు నిర్మించారు. ఏ స్టేషన్‌ను 2000 సంవత్సరంలోనే కూల్చివేశారు. దాని స్థానంలో 500 మెగావాట్ల బీపీఎల్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఆ సమయంలో 1600 ఎకరాల భూమి సైతం సేకరించారు. ప్రభుత్వంతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం కుదరక పనులను మధ్యలోనే ఆపేశారు. దీనిపై ఇంకా ప్రభుత్వానికి, బీపీఎల్ సంస్థకు వివాదం నడుస్తూనే ఉంది.

## ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

ఖమ్మం, : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని AIRTWF(CITU) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో పత్రాలను దహనం చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు అనువైన చోట అడ్డాలు ఏర్పాటు చేయాలని, 2019 రవాణా చట్టం రద్దు చేయాలని వారు కోరారు. రవాణా రంగంలో ఆటో కార్మికులు కీలకపాత్ర వహిస్తున్నారని తెలిపారు.

## వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి

మధిర, : నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం జెడ్పీ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసి కనీస మద్దతు ధరను ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో తగ్గించిన 7 కోట్ల పని దినాలను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

వైరా, : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాటు పర్వం కొనసాగుతోంది. బీజాపూర్ జిల్లాలో ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ ఎదుట బుధవారం 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిపై రూ.1.19 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. వీరిలో 12 మంది మహిళలు సహా 29 మంది పురుష మావోయిస్టులు ఉన్నారన్నారు. లొంగిపోయిన వారిలో కీలక పీఎల్‌జీఏ ( పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్, వివిధ ఏరియా కమిటీలు, ప్లాటూన్లు, కంపెనీ, మిలీషియా యూనిట్ల సభ్యులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరో నుంచి 39 మంది, తెలంగాణ రాష్ట్ర కమిటీ, దమ్తారి.. గరియా బంద్, నువపాడ డివిజన్ సభ్యులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవం.. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

పాలేరు, : ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం బురదరాఘవాపురంలో శ్రీ వల్లీ సమేత సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

పురాతన శివాలయంలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. స్వామివారికి కావిడి సేవలో భాగంగా పూజలు నిర్వహించి, ఉత్సవమూర్తులకు అభిషేకాలు చేశారు. అనంతరం కల్యాణోత్సవం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.డప్పు వాయిద్యాలు, కోలాటాలు, కావిడిలతో దంపతులు చేపట్టిన గ్రామోత్సవం జాతరను తలపించింది.

## రాజ్యాంగ దినోత్సవం

వరంగల్ ఈస్ట్,: దోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కొబ్బరికాయలు సమర్పించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేసుకుని కొనియాడారు. 'వర్ధిల్లాలి రాజ్యాంగం' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై మందుబాబు హల్చల్

నర్సంపేట,: వరంగల్ జిల్లా నర్సంపేటలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్‌పై దాడికి ప్రయత్నించారు. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్లే బస్సులో నర్సంపేటలో దిగాల్సిన యువకులు నిద్రపోవడంతో కండక్టర్ లేపాడు.

దీంతో ఆగ్రహించిన యువకులు తాము ఎమ్మెల్యే బంధువులమని బెదిరించి, వాగ్వాదానికి దిగారు. ఈ ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, డ్రైవర్ బస్సును నేరుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## లింగగిరిలో ఐదు ఎకరాల గడ్డివాము అగ్నికి ఆహుతి

వరంగల్ వెస్ట్, : వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో బుధవారం రైతు కర్నాల రాములు వ్యవసాయ క్షేత్రంలో దాదాపు ఐదు ఎకరాల మేర నిల్వ ఉంచిన గడ్డివాము అగ్నికి ఆహుతైంది. ప్రమాదం సంభవించడానికి గల కారణాలు తెలియరాలేదని, అయితే అకస్మాత్తుగా అంటుకున్న మంటల వల్ల భారీ నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనతో రైతు తీవ్రంగా నష్టపోయాడు.

## ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న కేటీఆర్

పరకాల, : వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా, సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా గీసుకొండ మండలంలోని ప్రసిద్ధ ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, టి. రాజయ్య, నన్నపనేని నరేందర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నారాయణగిరిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట, : స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో భారత రాజ్యాంగం 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణగిరి పంచాయతీ కార్యదర్శి జాన పట్ల రఘు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

భూపాలపల్లి, : వరంగల్ జిల్లా గీసుగొండ మండలం, ఊకల్‌లోని శ్రీ నాగేంద్ర సుబ్రహ్మణ్య స్వామివారి ఆలయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సందర్శించారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

మునుగోడు, : దేశ పౌరులందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పేర్కొన్నారు. బుధవారం వరంగల్ కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అతిపెద్ద ప్రజాస్వామైన దేశాల్లో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు.

## వీధి వ్యాపారులకు పెట్టుబడి సాయం పెంపు

జనగామ, : పట్టణాల్లోని చిరు వ్యాపారులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి (పీఎం స్వనిధి) పథకం ఐదేళ్ల కిందట ప్రారంభమైంది. పురపాలికలు, నగరపాలికల పరిధిలో ప్రత్యేక సర్వే చేసి గుర్తింపు కార్డులను అందించారు. వారికి వివిధ బ్యాంకుల ద్వారా తొలి విడతగా రూ.10వేలు, ఇవి చెల్లించిన వారికి రెండో దశలో రూ.20వేలు, వీటిని తిరిగి చెల్లించిన వారికి రూ.50వేలు రుణం అందజేశారు. గత డిసెంబరు నుంచి ఈ ప్రక్రియ నిలిచిపోయింది.

కొన్ని మార్పులతో ఈ పథకం తిరిగి అమల్లోకి వచ్చింది. అందులో భాగంగా తొలి విడతగా రూ.15వేలు (15మాసాల్లో తిరిగి చెల్లించాలి). అప్పుడు రెండో దశలో రూ.25వేలు (18 మాసాల్లో చెల్లించాలి), తుది విడతగా రూ.50వేలు(36 మాసాల గడువు) రుణంగా అందజేయనున్నారు. మూడు విడతలు పొందిన వారికి మరోసారి ఈ పథకం ద్వారా రుణం తీసుకునే అవకాశం ఉండదు. ఆర్థిక క్రమశిక్షణ పాటించిన వారికి బ్యాంకులు రూపే క్రెడిట్ కార్డును ఇస్తాయి. దీని ద్వారా రూ.30వేలు తీసుకుని తిరిగి చెల్లించాలి.

## అన్ని రకాల హక్కులను అనుభవిస్తున్నాం

మెదక్, : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే పౌరులు అన్ని రకాల హక్కులను అనుభవిస్తున్నారని, సమాజ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో రాజ్యాంగ విలువలు మార్గదర్శకాలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

## కారుతో ఢీకొట్టి అల్లుడి హత్య

నర్సాపూర్, : భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న కోపంతో అల్లుణ్ని హత్య చేసిన కేసులో మామతోపాటు ఆయన తమ్ముణ్ని కుకునూరుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. కుకునూరు పల్లిలో తొగుట సీఐ లతీఫ్, ఎస్సై శ్రీనివాస్ ఆ వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామానికి చెందిన షాహిద్(25) వ్యాపారం చేస్తుంటాడు. అతనికి అదే గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మన్.. మహ్మద్ ఖదీర్ వరుసకు మామ అవుతాడు.

మామ భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకొని తరచూ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. షాహిద్ తల్లి ఖదేరియాకు ఫోన్ చేసి నీ కొడుకు మారకపోతే చంపేస్తానంటూ ఖదీర్ బెదిరించాడు. ఈ నెల 22న షాహిద్ బైకుపై కుకునూరుపల్లి వెళుతుండగా.. చిన్నకిష్టాపూర్ గ్రామశివారులో ఖదీర్ వెనుక నుంచి కారుతో ఢీకొట్టాడు. కిందపడిన అతన్ని కొద్దిదూరం నెట్టుకుంటూ వెళ్లి చనిపోయాడని నిర్ధారించుకొన్న తర్వాత కారు దిగి వెళ్లిపోయాడు. స్థానికుడొకరు క్షతగాత్రుణ్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. అప్పడికే షాహిద్ చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు.

## సాకేత్ భూసత్వ కార్యాలయం వద్ద నివాసితుల ఆందోళన




మేడ్చల్( ప్రశ్న న్యూస్) గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాకేత్ ప్రణామం అపార్ట్మెంట్ నివాసితులు బిల్డర్‌కు వ్యతిరేకంగా తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. అపార్ట్మెంట్ ఎ బ్లాక్ ఎదురుగా తూర్పు గేటు (ఈస్ట్ గేట్) వద్ద నిర్మాణంలో ఉన్న గోడకు నిరసనగా, సాకేత్ భూసత్వ కార్యాలయం వద్ద అపార్ట్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నివాసితుల సమాచారం ప్రకారం, ఫ్లాట్ల విక్రయ సమయంలో కొనుగోలుదారులకు చూపించిన రోడ్డు, ప్రస్తుత గేటును మూసివేసేందుకు బిల్డర్ ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఈ రోడ్డు, గేటుకు ఎదురుగా ఆనాటి గౌడవల్లి గ్రామ్‌పంచాయతీ, హుడా ఆమోదించిన లేఅవుట్‌లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది అని సొసైటీ కార్యదర్శి వల్లభేంద్రరెడ్డి పేర్కొన్నారు .ఎ , బి బ్లాక్‌లలోని ఫ్లాట్‌లు పూర్తిగా అమ్ముడైన తర్వాత, సాకేత్ ఇంజనీర్లు ఇప్పుడు ఈ గేటును మూసివేసి, రోడ్డు స్థలాన్ని ఒక ప్లాట్‌గా విక్రయించాలని చూస్తున్నారని అపార్ట్మెంట్ నివాసితులు ఆరోపించారు సాకేత్ ప్రణామం సొసైటీ డైరెక్టర్ శేషసాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ అభ్యర్థనను సాకేత్ ఇంజనీర్లు అంగీకరించకపోతే, తాము హైడ్రా ను ఆశ్రయించి, బిల్డర్‌పై న్యాయపరమైన చర్యలకు (కేసు నమోదు) సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో 300 మంది పాల్గొని , తమ సమస్యకు పరిష్కారం లభించే వరకు పోరాడతామని తెలిపారు. ఈ ధర్నాలో సొసైటీ ఉపాధ్యక్షురాలు రత్నం , పూర్వ డైరెక్టర్ రమణి, సాగర్ ,సూర్యనారాయణరాజు శోభ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ లో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాముల సమక్షంలో అయ్యప్ప స్వామి ప్రత్యేక పడిపూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలను బండారి దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, అనంతరం భక్తుల కోసం అన్నదానం సేవలను ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి పరవశంతో అలరించగా, అయ్యప్ప స్వామి నామస్మరణలతో వేములవాడ పట్టణం మార్మోగింది.

## భారత రాజ్యాంగం మహోన్నత గ్రంథం

**- మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు**




మెట్‌పల్లి (ప్రశ్న న్యూస్) భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకంగా నిలిచే మహోన్నత గ్రంథమని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో న్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అనేక దేశాల రాజ్యాంగాలను లోతుగా అధ్యయనం చేసిన అనంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, అందువల్లనే ఇది ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగంగా గుర్తింపు పొందిందని తెలిపారు. భారత రాజ్యాంగం వల్లే దేశంలో విభిన్న మతాలు, కులాలు, సంస్కృతులు సామరస్యంతో కలిసి జీవిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం న్యాయవాదులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, ఉపాధ్యక్షుడు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రాందాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, సాంస్కృతిక కార్యదర్శులు మెడిచెల్మల సుమలత, మన్నె గంగాధర్, గజభీంకర్ వెంకటేష్,గురిజెల గోపీతో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మేడ్చల్ బస్ డిపో ఎస్సీ ఎస్టీ నూతన కార్యవర్గం ఎన్నిక



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ బస్ బస్టాండ్ ఎస్సీ ఎస్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్ గా బి కిషన్, చీఫ్ అడ్వైజర్ గా సిహెచ్ చంద్రశేఖర్, సెక్రటరీగా ముని రాములు, ప్రెసిడెంట్ గా మల్లయ్య ట్రెజరర్ గా తుకరాం నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిరుపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు తో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులందరికీ ఏ సమస్య లేకుండా చూడాలని సూచించారు.

## వేములవాడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**- అణగారిన వర్గాలకు ప్రశ్నించే శక్తి రాజ్యాంగం - సంపతి రమేష్**

**- ప్రతి గడపకు రాజ్యాంగం చేరాలన్నదే మా లక్ష్యం**

**- బహుజన సేన నేత : జింక శ్రీధర్**

వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పుస్తకాల పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరై, ప్రముఖ సామాజిక రచయిత, కాలమిస్ట్ సంపతి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం అనేది కేవలం చట్టాల పుస్తకం మాత్రమే కాదని, భారత సమాజాన్ని ఆధునిక దిశగా నడిపించే మహాగ్రంథమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగంగా నిలిచిన భారత రాజ్యాంగం కోట్లాది ప్రజలకు సమాన హక్కులు కల్పించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ రచనా కమిటీ ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా ఉండే రాజ్యాంగాన్ని దేశానికి అందించిందని పేర్కొన్నారు. రాజ్యాంగం పౌరులకు ఆత్మగౌరవం, సమానత్వం, స్వేచ్ఛను అందించిందని, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ప్రశ్నించే హక్కును కల్పించిందన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే రాజ్యాంగ విలువలను తెలుసుకొని వాటిని తమ జీవితంలో అనుసరించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, రాజ్యాంగంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో రెండు సంవత్సరాలుగా రాజ్యాంగ



పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గడపకు రాజ్యాంగం చేరడం ద్వారా ప్రజాస్వామ్య విలువలు బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, నేదూరి రాజు, ఎస్.కె.ఫైజాన్, ఎస్.కె.అబ్దుల్ విక్రమ్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుడి మాది గుడి ఆస్తులు మావి అడగడానికి మీరెవరు.?

**మీరు ఇవ్వాళ ఉంటారు రేపు పోతారు మీకేంది నేను చెప్పేది**

**నేను చెప్పిన మాటే ఆలయంలో చెల్లుతుంది**

**ఒంటెద్దు పోకడతో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ**

**హుండీ లెక్కింపును బహిష్కరించి బయటకు వెళ్ళిపోయిన 10 మంది సభ్యులు**



కీసర (ప్రశ్న న్యూస్) గుడి మాది గుడిలో ఉన్న ఆస్తులు మావి అడగడానికి మీరెవరు.? గుడిలో నేను చెప్పిందే మాట నా మాటే శాసనం అన్న విధంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి చైర్మన్ తాటకం నారాయణ శర్మ మాటతీరు, ప్రవర్తన ఉందని ఆలయ పదిమంది ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్తీకమాసం ముగింపు సందర్భంగా మంగళవారం నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ "గుడి మాది%ఔ% మీరెవ్వరు.? ఇవ్వాళ ఉంటరు రేపు పోతరు, మా మాటే ఆలయంలో చెల్లుతుంది" అంటూ ట్రస్ట్ బోర్డు సభ్యులను ఉద్దేశించి అవమానకరంగా ప్రవర్తించారని సభ్యులు ఆరోపించారు. దీనిపై నిరసనగా 16 మంది సభ్యుల్లో 10 మంది హుండీ లెక్కింపును బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. అనంతరం పదిమంది సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై ప్రశ్నించినందుకు చైర్మన్ తాటకం నారాయణ శర్మ అవమానకర వ్యాఖ్యలతో ఆలయ పవిత్రతకు భంగం కలిగించారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తుల వద్ద డబ్బులు వసూలు చేసి దొడ్డి దారిన అభిషేకాలు, స్వామి వారి దర్శనాలు చేయించాడన్నారు. ఆలయ అభివృద్ధికి డొనేషన్ పేరుతో భారీ ఎత్తున నగదు సేకరించి ఆలయ ఆదాయానికి గండికొట్టాడని ఆరోపించారు. ఆలయ ప్రాంగణంలో దీపారాధన అమ్మే వారితో లోపాయికారి ఒప్పందాలు చేసుకుని భక్తులను మోసం చేస్తూ అధిక డబ్బులు వసూలు చేస్తూ ఆలయ ఈవోను




బెదిరించి చైర్మన్ కు అనుకూలంగా తాను తీసుకున్న నిర్ణయాలను బలవంతంగా అమలు చేయిస్తున్నడన్నారు. వీఐపీ ప్రత్యేక దర్శనం పేరుతో అనుచిత అభిషేకాలు, సన్మానాలు చేయించి సాధారణ భక్తులను అవమానించడని, డోనర్ల విరాళాలను అక్రమ మార్గంలో మళ్లించుకున్నారన్నారు. పౌండర్ ట్రస్టీ పేరుతో ప్రతిరోజు చైర్మన్ కుటుంబ సభ్యులు గంటల తరబడి ఉచిత అభిషేకాలు చేసుకోవడం వల్ల భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రసిద్ధ క్షేత్రమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఉన్నతాధికారులు నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిణిని నియమించాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌకుట్ల కృష్ణా రెడ్డి, రెడ్డబోయిన ప్రవీణ్, పోచబోయిన రాజు, మొరుగు ముత్యాలు, దుందిగళ్ల దుర్గాప్రసాద్ గౌడ్, సామల అమరేందర్, రాపోల్ల శంకరయ్య, జూపల్లి సాయిలు, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్, భోనగిరి సురేష్ యాదవ్ తదితరులు పేర్కొన్నారు.

## రాయల్టీని ఎగ్గొట్టేందుకే రాక్ సౌండ్ క్రషర్ యత్నం.?

**ఆ క్రషర్ ముందు టిప్పర్ల యజమానుల ధర్నా**

**రాయల్టీ ఇవ్వాలని అడిగిన రేపు మాపు అంటూ కాలయాపన**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) రాయల్టీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న రాక్ సౌండ్ క్రషర్ కంపెనీ ముందు టిప్పర్ల యజమానులు ధర్నాకు దిగారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాక్ సౌండ్ క్రషర్ కంపెనీ రాయల్టీ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని టిప్పర్ల యజమానులు ఆరోపించారు. రేపు మాకు అంటూ కాలయాపన చేస్తున్నారని రాక్ సౌండ్ క్రషర్ కంపెనీ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాపోయారు. రాయల్టీని ఇవ్వకుండా లోడును బయటకు పంపడం వల్ల మధ్యలో టిప్పర్ల యజమానులు కట్టాల్సిన పరిస్థితి వస్తుందని ఆరోపించారు. అంతేకాకుండా మోతాదుకు మించిన కంకర తో టిప్పర్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చేవెళ్ల ఘటన చూసిన తర్వాత కూడా అధిక లోడుతో కంకర పంపిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్వో కు, పోలీసులకు ఫిర్యాదు చేశామని అయినా ఫలితం లేకుండా పోతుందని టిప్పర్ల యజమానులు



ఆరోపించారు. అన్ని క్రషర్ యజమానులు రాయల్టీ ఇస్తుండగా ఒక రాక్ సౌండ్ క్రషర్ యజమానులు మాత్రమే రాయల్టీ ఇవ్వడంలేదని ఆరోపించారు.

**ప్రమాదాలు జరుగుతున్న మారరా**



మోతాదుకు మించిన లోడుతో వెళ్లే కంకర ఇప్పర్లు ప్రమాదాల గురవుతున్న క్రషర్ యజమానులు మారడం లేదన్న విమర్శ వినిపిస్తున్నాయి. నిన్నగాక మొన్న మోతాదుకు మించిన లోడుతో వెళుతూ కంకర టిప్పర్ అదుపుతప్పి చెట్లల్లోకి దూసుకెళ్లింది. అధిక లోడు తో వెళుతున్న టిప్పర్ తోనే చేవెళ్ల ఘటన చూసి కూడా ప్రెషర్ యజమానుల్లో మార్పు రాకపోవడం ఆందోళన కలిగించే అంశం. ఏదైనా సంఘటన జరిగాక క్రషర్ యజమాలు నిద్ర లేస్తారేమో. మోతాదుకు మించిన క్రషర్ తీసుకెళ్లే టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్) దేశ స్వతంత్రా ఉద్యమనికి శక్తి ప్రేరణంగా మంత్రముగా , హింస లేకుండ అన్నీ ప్రజాహక్కుల సమస్యల పరిష్కారనికి అప్పటికి, ఇప్పటికి భవిష్యత్తు కు పనిచేసిన, చేస్తున్న నినాదం వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మేడ్చల్ నగరంలో సకల జనులు కలిసి వందేమాతర గీత ఆలపన చెయ్యాలని నిర్ణయించారు. డిసెంబర్ 17 న నిజాం కాలం నుండి చారిత్రిక జిల్లా కేంద్రం మేడ్చల్ నగరం లో సమస్త సకలజనుల సమక్షంలో వందేమాతరా గీతన్ని ఆలపించాలని మేడ్చల్ లో జరిగిన మేడ్చల్ నగర వందేమాతర ఉత్సవ కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఇదేవిధంగా డిసెంబర్ 1 నుండి 15 వరకు పక్షం అన్నీ స్కూల్, కాలేజీల్లో సంఘాల్లో, బస్తిల్లో కాలనిల్లో వ్యాపార పరిశ్రమల్లో మందిరల్లో ప్రార్థన స్థాలల్లో సామూహిక వందేమాతర గీత పఠనం చేసే విధంగా పనిచేయాలని తీర్మానించామని,ఈ కార్యనిర్వహణ కొరకు మేడ్చల్ నగర వందేమాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నామని మేడ్చల్ జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాతూరి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, ప్రముఖ సాహితీవేత్త పడాల రఘురాములు పటేల్, సనాల విష్ణు చారి రాధాకృష్ణ మల్లికార్జున్ బిక్షపతి, దోసడి రామచంద్రారెడ్డి, శ్రీశైలం యాదవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువల పరిరక్షణతోనే నిజమైన ప్రజాస్వామ్యం

**- దళిత ఐక్య సంఘటన తాజామాజీ అధ్యక్షులు : గడాల ప్రసాద్**

**- భీంగల్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



భీంగల్(ప్రశ్న న్యూస్) భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం భీంగల్ పట్టణ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించిన మహానుభావులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన తాజా మాజీ అధ్యక్షులు గడాల ప్రసాద్, సీనియర్ నాయకులు గౌరవ అధ్యక్షులు కాంతయ్య, దేవిదాస్, సంతోష్, గణేష్‌తో పాటు కమిటీ సభ్యులు సునీల్, యోనా, రతన్ రాజ్, శ్రీనివాస్, రాజేందర్, రవీందర్, నేనావత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత ఐక్య సంఘటన తాజామాజీ అధ్యక్షులు గడాల ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని, రాజ్యాంగ విలువలు బలంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం సుస్థిరంగా నిలుస్తుందని అన్నారు. చివరగా "భారత రాజ్యాంగం వర్ధిల్లాలి%ఔ% భారతీయులంతా వర్ధిల్లాలి" అని నినాదాలు చేశారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు**

**ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి అంక్షా రెడ్డి ఒక మహిళా శక్తిగా అంక్షా రెడ్డి మరింత ఎదగాలని ఆకాంక్ష వెల్లివిరిసిన అభినందనలు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన ఆంక్షా రెడ్డి ని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ మహిళల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుందని,ఆ దిశగా అంక్షా రెడ్డి వంటి ధైర్యవంతమైన నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు అంక్షా రెడ్డి పోషిస్తున్న పాత్ర ఆదర్శప్రాయమని, ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా.బాలేష్ గుప్తా సి ఆర్ జానకిరాములు. ఆశాజ్యోతి మల్లేశం. సిద్ధి రాములు.లంబు వెంకటేష్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల పై దృష్టి సారిస్తున్న యూత్ కాంగ్రెస్

**- నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం - శుభాకాంక్షలు**

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు : న్యాత నవీన్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని లక్ష్యంగా వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ నేతృత్వంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని బుధవారం కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చించారు.స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు యూత్ కాంగ్రెస్ కీలకంగా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు సూచించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు గ్రామ స్థాయి నుంచి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ సూచనలతో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తోందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, జిల్లా జనరల్ సెక్రటరీ నాగం మురళి, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, చంద్రుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాలు, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చెట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి,కోనరావుపేట కో-ఆర్డినేటర్ నవీన్, మైనార్టీ పట్టణ జిల్లా నేత సయ్యద్ పాషా, సందెల శశికుమార్, ఇర్ఫాన్, రాజేందర్, నవీన్, పాండు, జాన్సన్, శేఖర్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారం ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన బుర్ర సతీష్ గౌడ్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ తండ్రి ఇటీవల స్వర్గస్థులైన నేపథ్యంలో ప్రవీణ్ (పప్పీ) కుటుంబాన్ని బుధవారం ప్రముఖ రచయిత, గాయకుడు బుర్ర సతీష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన, కళాకారుల సమాజం ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే మారం ప్రవీణ్ కుమార్ తండ్రి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యాన్ని కల్పిస్తూ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొని,ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.

# రాజన్న సేవలో నూతన వధూవరులతో కార్పోరేటర్ జక్కుల రజిత

**- వేంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత, 57వ డివిజన్ మాజీ కార్పోరేటర్ జక్కుల వేంకటేశ్వర్లు (శ్రీను) దంపతుల కుమార్తె హిమజ్యోతి – శ్రీరామ్ వివాహం ఇటీవల ఘనంగా జరిగింది.వివాహానంతరం మంగళవారం నూతన వధూవరులతో కలిసి వేములవాడలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ భీమేశ్వర ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాలను,లడ్డూ ప్రసాదాలను వధూవరులకు అందజేశారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పోరేటర్ జక్కుల వేంకటేశ్వర్లు (శ్రీను) దంపతులు మాట్లాడుతూ, “కుమార్తె వివాహ శుభకార్యం అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ భీమేశ్వర స్వాముల ఆశీర్వాదాలతో హిమజ్యోతి –శ్రీరామ్ దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. దైవ కృపతో కుటుంబానికి మరింత శాంతి, శుభఫలితాలు కలగాలని ప్రార్థిస్తున్నాం” అని తెలిపారు.

# 2 కోట్ల 70 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే జిఎంఆర్



అమీన్పూర్ (ప్రశ్న న్యూస్)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బొమ్మన కుంట, వడక్పల్లి పరిధిలో రెండు కోట్ల 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు.

# కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ఏర్పాటు

**ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో సమస్యలుంటే 9666234383 ను సంప్రదించాలి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ సహాయ కేంద్రంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రారంభించారు.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24 గంటల సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా నోడల్ అధికారులుగాజిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నోడల్ ఆఫీసర్లు బి. నరేష్, పి. నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ దే విజయం: మైనంపల్లి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. సికింద్రాబాద్ తుకారాం గేట్లో ఎంజాల అమృత్ చారి, లేపాక్షి దంపతుల నూతన గృహప్రవేశానికి ఆయన బుధవారం ఉదయం హాజరైనారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా 6 గ్యారంటీలను అమలు చేస్తుండగా ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతుందని తెలిపారు.ఉదాహరణకు జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రస్తుతం జరగనున్న పంచాయతీ ఎన్నికలలో



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మెదక్ జిల్లాకు నూతనంగా డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన ఆంజనేయులు గౌడ్ ను ఆయనను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. అలాగే జిల్లాలు పార్టీ అభివృద్ధి, విస్తరణకు కృషి చేయాలని సూచించారు.గతంలోని భారాస ప్రభుత్వం సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా వారి ఆత్మహత్యలకు కారణమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అమృత్ చారి, చిన్న, టీంకు, పరందమాచారి, రామచందర్, బిక్షపతి చారి,తులసి రామ్ చారి, శ్రీకాంత్ చారి, సందీప్ చారి, శశి, శేషు, శ్రీనివాస్ చారి,రవి చారి తదితరులున్నారు.





# ఆ పాత్ర చేసేందుకు సిద్ధం..

తమన్నా మిల్కీ బ్యూటీ ది భారతీయ సినీరంగంలో సక్సెస్ఫుల్ కెరీర్. దక్షిణాదిలో అన్ని భాష ల్లో నటించింది. బాలీవుడ్లో కూడా తన సత్తా చాటింది. కొన్ని సినిమాల్లో ప్రత్యేక గీతాన్ని నటించి, తన సత్తా చాటింది. కొత్త హీరోయిన్ల రాకతో ఆమెకు కొంతమేర అవకాశాలు తగ్గాయి. దాదాపు అన్ని రకాల పాత్రల్లో నటించి, మెప్పించిన మిల్కీ బ్యూటీకి డ్రీమ్ రోల్ ఉందట. అదేమిటంటే చాలా మంది హీరోయిన్లు బయోపిక్ చిత్రాల్లో నటిస్తున్నారు. తనకు కూడా అలాంటి అవకాశం రావాలని కోరుకుంటోంది. అవకాశం వస్తే అతిలోకసుందరి శ్రీదేవి బయోపిక్లో నటించాలని ఉందని చెప్పింది. భారతీయ సినీరంగంలో చాలా భాషల్లో బయోపిక్ల నిర్మాణం పెరిగింది. దీన్ని ఉద్దేశించే తమన్నా ఈ వ్యాఖ్యలు చేసింది. “శ్రీదేవి అంటే నాకు చాలా ఇష్టం. ఆమె స్టైలిష్ నటి. ఆమె నటన అంటే అందరికీ అభిమానమే. ఆమె బయోపిక్ తీస్తే శ్రీదేవి పాత్ర చేసేందుకు, అలా నటించేందుకు రెడీ. ఇదే నా డ్రీమ్ రోల్ అని చెప్పింది. ‘మహానటి’ సావిత్రిగా కీర్తి సురేష్, జయ లలితగా కంగనా రనౌత్, సిల్క్ స్మితగా విద్యాబాలన్ నటించిన విషయం తెలిసిందే. అలాగే శ్రీదేవి బయోపిక్ తీస్తే తను నటిస్తానని తమన్నా అంటోంది. అయితే శ్రీదేవి జీవితం తెరమీద వచ్చేందుకు ఆమె భర్త బోనీకపూర్ అంగీకరించాలి. అదే జరిగితే తమన్నా కోరిక తీరుతుంది.



# అమర్ సింగ్ చంకీలకు నిరాశ..





53వ ఇంటర్నేషనల్ ఎమీ అవార్డ్స్ 2025 వేడుక న్యూ యార్క్లో అట్టహాసంగా జరిగింది. కెల్లీ రిపా, మార్క్ కాన్స్యూ లోస్ హెూస్ట్ చేసిన ఈ కార్యక్రమంలో హాలీవుడ్ కు చెందిన ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేశారు. అయితే ఈ అవార్డుల బరిలో భారత్ తరఫున పోటీలో నిలిచిన ‘అమర్సింగ్ చంకీలకు నిరాశ ఎదురైంది. రెండు విభాగాల్లో పోటీలో నిలిచిన ఈ చిత్రం ఎందులోనూ అవార్డును సొంతం చేసుకోలేకపోయింది. దీంతో ఇండియాకు ఒక్క అవార్డు కూడా రాలేదు. ఇంతియాజ్ అలీ తెరకెక్కించిన అమర్ సింగ్ చంకీల.. బెస్ట్ మినీ సిరీస్, ఉత్తమ నటుడు విభాగాల్లో నామినేషన్ దక్కించుకుంది. ఒక్క విభాగంలోనైనా విజయం సాధిస్తుందని ఎదురుచూసిన ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. ఉత్తమ మినీ సిరీస్ విభాగంలో ‘లాస్ట్ బాయ్స్ ‘అండ్ ఫెయిరీస్’ విజేతగా నిలవగా.. ఉత్తమ హీరోగా ఓరియోల్ ఫా అవార్డును అందుకున్నారు. ఇక 27 ఏండ్ల వయసులోనే హత్యకు గురైన ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొంచారు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించాడు. పంజాబీ, బాలీవుడ్ నటుడు దిల్జీత్ దాసాంజ్. నటి పరిణితీ చోప్రా ప్రధాన పాత్రల్లో కనిపించారు. దీనికోసం పరిణీతి దాదాపు 30 కిలోల బరువు తగ్గింది. ప్రస్తుతం ‘అమర్ సింగ్ చంఠీల నెట్ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## రకుల్ సెన్సేషనల్ కామెంట్స్



‘కెరటం’ సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి తెలుగులో దాదాపు హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్గా మారింది అందాల తార రకుల్ ప్రీత్సింగ్. రామ్ చరణ్, ఎన్టీఆర్, నాగార్జున, మహేష్ బాబు, రవితేజ వంటి వారితో నటించి పలు హిట్స్ తన ఖాతాలో వేసుకుంది. నాన్నకు ప్రేమతో, సరైనోడు వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో రకుల్ క్రేజ్ మరింది పెరిగిందనే చెప్పాలి. అమ్మడు అందం, అభినయంతో పాటు తన నటనతో ఎంతోమంది అభిమానులను దక్కించుకుంది. అయితే ఒక సినిమా సక్సెస్ అయితేనే వరుస అవకాశాలు రావడం కామన్ అలాంటిది ఎన్నో హిట్స్ సాధించిన రకుల్కు కెరీర్ పీక్స్లో ఉండగా మహేష్ బాబుతో నటించే చాన్స్ వచ్చింది. అలా ఏఆర్ మురగదాస్, సూపర్ స్టార్ మహేష్ కాంబోలో వచ్చిన ‘స్పైడర్’లో హీరోయిన్గా నటించింది. అయితే ఈ మూవీ బాక్సాఫీసు వద్ద ఊహించని విధంగా బాక్సాఫీసు వద్ద డిజాస్టర్గా నిలిచింది. భారీ అంచనాల మధ్య వచ్చి ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. రెండు భాషల్లో విడుదలైనప్పటికీ ఎక్కడ కూడా సక్సెస్ సాధించలేకపోయింది. ఇక 2017లో వచ్చిన ఈ సినిమా రకుల్ కెరీర్పై ప్రభావం బాగానే చూపించింది. దీని తర్వాత తెలుగులో రకుల్ కనిపించలేదు. బాలీవుడ్ చెక్కేసిన ఈ భామ అక్కడ వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్తో ఫుల్ ఫామ్లో దూసుకుపోతుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ టాలీవుడ్కు దూరం అవడంపై సంచలన వ్యాఖ్యలు చేసింది. “నేను తెలుగు ఇండస్ట్రీలో రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించాను. అలాగే తెలుగులో చాలా ప్రాజెక్ట్స్ చేశాను. వరుసగా8–9 హిట్స్ వచ్చాయి. కానీ ‘స్పైడర్’ నా కెరీర్లో మొదటి డిజాస్టర్ సినిమా. అంచనాలు తారుమారైనప్పుడు ఎలా ఉంటుందో నాకు మొదటిసారి అర్థమైంది. ఇది నాకు నాకు చేధు అనుభవంగా మారింది.

## ఓటీటీలోకి రవితేజ ‘మాస్ జాతర’



రవితేజ, శ్రీలీల ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ ఎంటర్టైనర్ ‘మాస్ జాతర’ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం భారీ అంచనాలను సంతరించుకుంది గానీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేకపోయింది. అయితే మాస్ మహారాజ్ అభిమానులకు ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్గా చూడడానికి అవకాశం లభిస్తోంది. నెట్ఫ్లిక్స్ ఈ నెల 28నుంచి ‘మాస్ జాతర’ ను స్ట్రీమింగ్ చేయనుందని అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉండనుంది. థియేటర్లలో మిస్ చేసిన ప్రేక్షకులకు ఇది మంచి గుడ్ న్యూస్ అవుతోంది. వేణు శ్రీరాం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, రవితేజ మాస్ ఇమేజ్కు తగిన విధంగా యాక్షన్, ఎంటర్టైన్మెంట్ మేళవింపుగా రూపొందింది. సంగీతాన్ని థమన్ అందించగా, ప్రొడక్షన్ విలువలు కూడా ఆకట్టుకొన్నాయి. థియేటర్ రన్ ఇంతకుముందు అనుకున్నంతగా లేకపోయినా, ఓటీటీలో ఈ సినిమాకు మంచి వ్యూస్ వచ్చే అవకాశం ఉందని ఫిలింసర్కిల్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నవంబర్ 28 నుంచి నెట్ఫ్లిక్స్లో ‘మాస్ జాతర’ జాతర మొదలుకానుంది.

# దయచేసి అలా చేయొద్దంటూ రిక్వెస్ట్




‘నీది నాది ఒకే కథ’ సినిమాతో తెలుగు ఫిలిమం ఇండస్ట్రీకి దర్శకుడిగా వచ్చిన వేణు ఉడుగుల మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇది బాక్సాఫీసు వద్ద బ్లా బస్టర్ హిట్గా నిలవడంతో దర్శకుడి పాపులారిటీ మరింత పెరిగింది. ఆ తర్వాత చేసిన ‘విరాట పర్వం’ ప్రేమకథగా వచ్చి ఎంతోమంది ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు ప్రశంసలు అందుకుంది. సక్సెస్ సాధించనప్పటికీ ప్రశంసలకే పరిమితం అయిపోయింది. ఈ మూవీతో కాస్త సినిమాలకు గ్యాప్ ఇచ్చిన వేణు ‘రాజు వెడ్స్ రాంబాయి’ మూవీతో నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. సాయిలు కంపాటి తెరకెక్కించగా.. నవంబర్ 4న విడుదలైంది. రియల్ స్టోరీతో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద ఎంత పెద్ద సక్సెస్ను సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇందులో నటించిన వారు కొత్త వారు అయినప్పటికీ మంచి ఓపెనింగ్స్ సాధించడమే కాకుండా సినీ సెలబ్రిటీలతో ప్రశంసలు పొందుతోంది. సక్సెస్ఫుల్గా థియేటర్స్లో రాణిస్తూ.. భారీ కలెక్షన్లు రాబడుతోంది. ఈక్రమంలో.. తాజాగా, ‘రాజు వెడ్స్ రాంబాయి’ సినిమా సక్సెస్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో పాల్గొన్న వేణు స్టేజ్పై చాలా ఎమోషనల్ అయిపోయాడు. “మేము సినిమాను కొంతమందికి చూపించాం. ఒక పెద్ద మనిషిని పిలిచాం. అతనితో పాటు ఒక నలుగురు ఐదుగురు వచ్చారు. ఇంటర్వెల్ అయింది చెప్పా పెట్టకుండా వెళ్లిపోయారు. ప్రివ్యూ వేస్తే నచ్చలేదని దొంగల్లా మధ్యలో పారిపోయారు. ఒక నిర్మాతకు ఇంతకంటే బాధాకరమైన విషయం ఇంకొటి ఉండదు. బయటకు వెళ్లి నెగెటివ్ ప్రచారం మొదలెట్టారు. వాడు డైరెక్టర్ కాదు.. సినిమా తీయడానికే రాదు అన్నారు. కానీ జనాలు మా చిత్రాన్ని గుండెల్లో పెట్టుకున్నారు. మేము గెలిచామని ఈ మాటలు చెప్పడం లేదు. ఎవరు ప్రివ్యూకి పిలిచినా వెళ్లండి.. కానీ దయ చేసి మీకిష్టం లేకపోతే మధ్యలో రాకండి. సాయిలు నాకు సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి వల్ల పరిచయం అయ్యాడు. స్వచ్ఛమైన మట్టి మనిషి అలా అడుగుతుంటే నా గుండె తరుక్కుపోయింది. ఒకరోజు షాపింగ్కు వెళ్లినప్పుడు ఎక్కువ రేటు బట్టలు చూసి కూడా షాక్ అయ్యాడు. ఇతనిలో నన్ను నేను చూసుకున్నాను. ఈ రోజు నేను చెబుతున్నాను బాగా గుర్తు పెట్టుకోండి. కొన్ని సంవత్సరాలు పోతే తెలుగులో ఫిలిం ఇండస్ట్రీలో వెట్రిమారన్, రంజిత్ ఆ స్థాయిలో సాయిలు కంపాడి ఉంటాడు” అని చెప్తూ చాలా ఎమోషనల్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# రూమర్స్పై స్పందించిన రామ్

యంగ్ హీరో రామ్ పి.మహేశ్బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ సినిమాలో భాగ్యశ్రీ బోర్సేని నటిగా చేశారు. ఈ సినిమా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైన నాటి నుంచి వీరిద్దరూ డేటింగ్లో ఉన్నారనే వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఈ సినిమా సంధర్భంగా రామ్ ఒక ఇంటర్వ్యూలో భాగ్యశ్రీ బోర్సేతో డేటింగ్ రూమర్స్ గురించి స్పందించారు. ఈ సినిమా కోసం స్వయంగా ఒక ప్రేమ పాట రాశారన్నారు. ఆ సమయంలో రూమర్స్ మొదలవ్వడం విశేషం అని చెప్పారు. అప్పటి నుంచే ఈ రూమర్స్ ప్రారంభమయ్యాయని.. మనసులో ఏం లేకపోతే అంత గొప్పగా పాట ఎలా రాయగలరు అని అందరూ అనుకున్నారు. ఈ సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రలను ఊహించుకొని ఆ లిరిక్స్ రాశానని పేర్కొన్నారు. ఈ పాట రాసినప్పటికి అసలు హీరోయిన్ను ఎంపిక చేయలేదు” అని రామ్ అయిన రూమర్స్ వచ్చాయన్నారు. ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా కథ, సంగీతం, యాక్షన్ తో ప్రేక్షకులను ఆకట్టుకోగలదని, తన అభిమానులకు మంచి విజయం తీసుకురాబోతుందని అన్నారు.



# ‘అరసన్’లో మరో స్టార్ హీరో.. ఇక ఫ్యాన్స్కు పూనకాలే!



కోలీవుడ్ స్టార్ హీరో శింబు నటిస్తున్న 49వ చిత్రం ‘అరసన్’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నేషనల్ అవార్డు గ్రహీత వెట్రిమారన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్ను అనౌన్స్ చేస్తూ రిలీజ్ చేయగా, శింబు వింటేజ్ లుక్లో కత్తి, సైకిల్, రక్తపు మరకలతో కనిపించారు. ఇది వెట్రిమారన్ మార్క్ యాక్షన్ డ్రామాగా ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో కథానాయికగా సమంత నటించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ సినిమా మీద హైప్ని రెట్టింపు చేసే అప్డేట్ వచ్చింది. ‘అరసన్’ చిత్రంలో వెర్సటైల్ స్టార్ విజయ్ సేతుపతి కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఆయన గెటప్ని రివీల్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ ఫ్యాన్స్ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. పాత్ర చిన్నదైనా, పెద్దదైనా విజయ్ సేతుపతి పూర్తిస్థాయిలో లీనమైపోతారనే విషయం తెలిసిందే. దీంతో వెట్రిమారన్, శింబు, విజయ్ సేతుపతి కాంబో తెరపై అద్భుతాలు సృష్టించడం ఖాయమని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





మంథని( ప్రశ్న న్యూస్) భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంథని లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకంచేసి. పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపిన. జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ అప్పల పోచమ్మల్లు. మండల అధ్యక్షులు జంజర్ల రాజు. మండల నాయకులు ఎలుక సదానందం జంజర్ల గట్టయ్య. ఆర్ల వెంకటయ్య. ప్రేమ్ కుమార్ శివ. & టీమ్ ఉద్యోగ సంఘ నాయకులు. నూకల శంకర్ ఎడ్ల కిష్టయ్య బొడ్డెళ్ళ గురుమూర్తి. తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు

## బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో

# గాంధీ భవన్ ను ముట్టడి

### బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బిసి విద్యార్థి జేఏసీ, బిసి జేఏసీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ ను ముట్టడించిన బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్. ఈ సందర్భంగా బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి మాట్లాడుతూ తక్షణమే సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేసి పార్టీ పరంగా కాకుండా - చట్ట పరంగానే బిసిలకు సర్పంచ్ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ భవన్ ను ముట్టడి చేసిన బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ తో పాటు ఇతర బిసి జేఏసీ నేతలను అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా ఈ శీతకాల సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో కూడిన అఖిల పక్షాన్ని తీసుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలువాలి ఒకవేళ ప్రధాన





మంత్రి నరేంద్ర మోడీ అపాయింట్ ఇవ్వని యెడల, లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఈ పార్లమెంట్ శీతకాల సమావేశాలలో ప్రైవేట్ బిసి బిల్లును పెట్టి బిసిల ఎజెండాగా పార్లమెంటును స్తంభింపజేయాలని, అదేవిధంగా బిసి బిల్లును రాష్ట్ర గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లును ఆమోదింపజేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దేశ ప్రధాని స్వయానా బిసి అయి ఉండి బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించకపోవడం చాలా సిగ్గుచేటని బిసిలను అవమానించిన కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి జరుగుబోయే సర్పంచ్ ఎన్నికలలో బిసిలు ఓటు వేయొద్దని రాష్ట్ర బిసి ప్రజలకు బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ పిలుపునిచ్చారు. అరెస్ట్ అయిన వారు విక్రమ్ గౌడ్, కనకాల శ్యామ్ కురుమ, ఈడిగ శ్రీనివాస్, వరికుప్పల మధు, భాస్కర్,లింగం, రాజేందర్, ఈశ్వర్, రాము, కరుణాకర్, చందు, మహేష్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కాలేజీలో

# పాల్గొన్న ఎంపీ వంశీకృష్ణ.

### అంబేద్కర్ అనే వ్యక్తి ప్రపంచ మేధావి ఒక గొప్ప మార్గదర్శకుడు.




మంథని ( ప్రశ్న న్యూస్) రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజీలో సమకాలీన భారతదేశంలో రాజ్యాంగవాదం – న్యాయం సమానత్వాన్ని నిలబెట్టడం అనే అంశంపై స్మారక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిపెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో నల్సార్ యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు ముఖ్య వక్తగా పాల్గొని రాజ్యాంగం, న్యాయం, సమానత్వం వంటి అంశాలపై లోతైన ఉపన్యాసం ఇచ్చారు. ఆయన ప్రాసంగం అత్యంత ప్రేరణాత్మకంగా, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందని ఎంపీ వంశీ కృష్ణ గారు తెలిపారు. ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు గారి నుండి చాలా విషయాలు నేర్చుకున్నాం ఇది ఒక గొప్ప నేర్చుకున్న అనుభవం అని ఎంపీ పేర్కొన్నారు.తరువాత మాట్లాడిన ఎంపీ వంశీ కృష్ణ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దార్శనికత భారత రాజ్యాంగానికి పునాది అయిందని, నేటి భారత యువత న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్ న్యాయవాదులు సామాజిక న్యాయం ప్రజాస్వామ్యం పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

**- మంథనిలో శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు**

మంథని (ప్రశ్న న్యూస్) మంథని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎంతో మహిమాన్వితము కలిగిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి బుధవారం మంథనిలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా భక్తులు ఘనంగా పూజ నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి భక్తుల రాకతో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్మించిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

**- శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విశిష్టత :**

దేవేంద్రుడు మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అత్యంత వైభవంగా వివాహము జరిపించిన ఈ రోజును శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి గా పరిగణిస్తారు. పూర్వం మూడు లోకాలను భయభ్రాంతులను చేస్తూ బాధిస్తున్న తారకా సురుడు అను రాక్షసుని బారి నుండి రక్షణ పొందుటకై దేవతలు బ్రహ్మదేవుని శరణువేడారు. దానికి బ్రహ్మ వారికి ఒక సూచన చేశారు. ఈ తారకాసురుడు అమిత తపోబల సంపన్నుడు, అమిత బలశాలి, వీనికి ఈశ్వర తేజాంశ సంభవుని వల్లకాని వానికి మరణము లేదని తెలిపారు. కావున మీరు సతివియోగ దుఃఖముతో ఉన్న ఈశ్వరునకు ఆ సతీదేవియే మరు జన్మయందు గిరిరాజు హిమవంతునకు పుత్రికగా అవతరించిన ఆ పార్వతీదేవికి వివాహం జరిపించండి. వారికి కలుగు పుత్రుడే తారకాసురుని సంహరించగల సమర్ధుడు అవుతాడు అని అన్నారు.అప్పటికే తపోదీక్షలో ఉన్న పరమశివునకు సేవలు చేస్తున్న ఆ జగన్మాత పార్వతికి శివునకు అన్యోన్యత చేకూర్చే వాతావరణాన్ని కల్పించేందుకు దేవతలు మన్మథుని ఆశ్రయిస్తారు. మన్మథుని పూలబాణాలతో ఈశ్వరుని చలింపచేసి తాను ఈశ్వరుని ఆగ్రహానికి గురు అయినా పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి మన్మథుడు కారణ భూతుడవుతారు. కళ్యాణం అనంతరం దేవతల అభ్యర్ధనమేరకు పునర్జీవింపబడతారు.ఇలా ఉండగా పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయానంద సమయములో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి ప్రవేశిస్తాడు. అది గ్రహించిన పరమ శివుడు తన దివ్య తేజస్సును ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశపెడతాడు. దానిని భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము ఆ సమయమందు ఆ నదిలో స్నానమాడుచున్న షట్‌కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్ర తేజమును వారు భరించలేక రెల్లుపొదలో విసర్జిస్తారు. అంత ఆ ఆరు తేజస్సులు కలసి ఆరు ముఖాలతో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు. ఇది తెలిసిన పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు.ఆ బాలుడు గంగాగర్భంలో తేజో రూపంలో ఉన్నందుకు గాంగేయుడని , షట్‌కృత్తికలు వానిని పెంచి పెద్దచేసిన కారణం వల్ల ఆరు ముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖుడని, కార్తికేయుడని, అతడు గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని, సుబ్రహ్మణ్యస్వామి అని నామాలతో పిలువసాగారు. కారణజన్ముడైన ఈ స్వామి పార్వతి పరమేశ్వరులు, దేవతలు కోరిక మేరకు కుమారస్వామిగా చేసి , వానిని దేవతల సర్వ సైన్యాధ్యక్షునిగా నియమించి పరమేశ్వరుడు "శూలం" మొదలైన ఆయుధాలను ఇవ్వగా జగన్మాత పార్వతి కుమారుని దీవించి "శక్తి" అను ఆయుధాలను ఇచ్చి సర్వశక్తివంతుడ్నిచేసి, తారకాసురునిపై యుద్ధ శంఖారావాన్ని మ్రోగిస్తారు. స్వామి నెమలి వాహనారూఢుడై ఆరు ముఖాలు పన్నెండు చేతులతో ఉగ్రరూపందాల్చి ఆరు చేతులతో ధనస్సులను మరో ఆరు చేతులతో బాణాలు ధరించి కొన్ని అక్షౌహిణులను సంహరించి, రాక్షస సేనను ఒకేసారి సంహరించాలని తలచి సర్వరూపం దాల్చి వారిని ఉక్కిరి బిక్కిరి చేసి, భీకర యుద్ధములో తారకాసురుని సంహరించి విజయుడవుతారు. సర్వశక్తి స్వరూపుడైన ఈ స్వామికి దేవేంద్రుడు దేవసేనతో వివాహము జరిపిన ఈ రోజును "శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి"గా పరిగణిస్తారని , సర్వులకు పూజ్యనీయులైన శ్రీ వేదవ్యాసులవారు దీని విశిష్టతను వివరించారు. ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి దేశమంతటా దేవాలయాలు ఉన్నాయి. ఈ రోజున "శ్రీవల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వారికి భక్తులు కళ్యాణోత్సవములు, సహస్రనామ పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.



స్వామి ఆరాధనవల్ల నేత్రరోగాలు చర్మవ్యాధులు తగ్గుతాయని పెళ్లికాని వారికి వివాహం జరిగి సత్‌సంతాన సౌభాగ్యం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యములతో వర్ధిల్లు తారని ప్రజల విశ్వాసం. అలా సంతానం కలిగినవారు శ్రీ స్వామివారి సహస్రనామాలలో ఇష్టమైన పేరును వారి బిడ్డలకు పెట్టుకుంటారు. ఈ పుణ్యదినమున శ్రీ స్వామికి పాలు, పండ్లు , వెండి , పూలు పడగలు , వెండి కళ్ళు మొదలైన మొక్కుబడులు సమర్పిస్తారు. పుణ్యప్రదమైన శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి రోజున మనమంతా శ్రీ స్వామి విశేష పూజలు గావించి శ్రీ స్వామివారి కృపాకటాక్ష వీక్షణలు పొందుదామ. సుబ్రహ్మణ్య స్వామివారిని ఆరాధిస్తే పెళ్ళి కాని వారికి సంతానం లేని వారికి ఇది అమృత తుల్యమైన అవకాశం. సుబ్రహ్మణ్యుని అనుగ్రహముతో వివాహ ప్రాప్తి సత్సంతానం , వంశాభివృద్ధి , జ్ఞానము , తేజస్సు, పాప కర్మల నుండీ విముక్తి కలుగుతుంది.

## తెలంగాణ బి సి జాక్ రాష్ట కో చైర్మెన్

# దిటి మల్లయ్య గంగపుత్ర

### శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హైద్రాబాద్( ప్రశ్న న్యూస్) బీసీ జాక్ రాష్ట కో చైర్మన్ గా నియమితులైన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట అధ్యక్షుడు గంగపుత్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ దిటి మల్లయ్య గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ రానున్న రోజులలో తెలంగాణ వ్యాప్తంగా గంగపుత్రలతో పాటు అన్ని బిసి కుల సంఘాలను సమన్వయం చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. బీసీ జాక్ రాష్ట కో చైర్మన్ గా దిటి మల్లయ్య గంగపుత్రకు అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట బీసీ జాక్ చైర్మెన్ జజూల శ్రీనివాస్ గౌడ్ కు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యవర్గం తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం నాడు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన అధ్యక్షులు వరిగుంతం నాగరాజు మరియు అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు తోశ రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మరియు కుల, మత, జాతి, వర్ణ, వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక,ఆర్థిక,రాజకీయ సమన్వయ, అందించడమే భారత రాజ్యాంగ ఉద్దేశమని అంబేద్కర్ యువజన అధ్యక్షులు వరిగుంతం నాగరాజు మరియు ఉపాధ్యక్షులు తోశ రాజశేఖర్ అన్నారు, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల తో పాటు విధులు బాధ్యతలు కూడా పౌరులు గుర్తించే విధంగా మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన మాజీ అధ్యక్షులు అరికెల మహేందర్, సాదుల సుధాకర్, తోశ చిన్న, తోశ నవీన్, రంగంపేట సీఈఓ నవీన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాగుల గారి సుధాకర్ గౌడ్, అంబేద్కర్ యువజన సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రజల శక్తికి నిదర్శనం

**- ప్రధానోపాధ్యాయులు : భూక్య తిరుపతి**

**- దేశ ప్రజలకు సమానత్వం,స్వేచ్ఛ, న్యాయాన్ని అందించిన మహా గ్రంథం - రాజ్యాంగం**

**- సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు : పద్మ**

**- వెంకట్రావుపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని బుధవారం ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పద్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం,న్యాయం, స్వేచ్ఛల్ని అందించిన మహా గ్రంథమని తెలిపారు. రాజ్యాంగ అమలుతో దేశ ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులు, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ ప్రాధాన్యతను ఆమె వివరించారు.పోటీల్లో శకుంతలా దేవి గ్రూప్ ప్రథమ స్థానం, అబ్దుల్ కలాం గ్రూప్ ద్వితీయ స్థానం, సివి రామన్ గ్రూప్ తృతీయ స్థానం, రవీంద్రనాథ్ ఠాగూర్ గ్రూప్ చతుర్థ స్థానం సాధించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, తారకాదేవి,అరుణశ్రీ, నర్సయ్య, పద్మ, వనజాదేవి పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించడంతో పాటు, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ జీవించాలనే సందేశాన్ని అందించారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు




పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్, రుద్రారం శంకర్ బల్వంత్, బైండ్ల కుమార్ ,వెంకటేష్, విజయ్, రాములు, మధు, ఎంపీ ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు మేతగా బోయిన్ పల్లి మార్కెట్

**- జాడలేని సెక్యూరిటీ**

**అన్నదాత కష్టం కళ్ల ముందే పశువులకు మేతగా మారుతుంది**

**పదుల సంఖ్యలో మార్కెట్ అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం**

**బోయిన్ పల్లి మార్కెట్ కి ప్రధాన ద్వారం ఒక్కటే, పశువులు వస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారంటూ**

**ప్రశ్నిస్తున్న మార్కెట్ వర్గాలు చెత్త చెదారం తొలగించరు,**

**దోమలు,ఈగలు, దుర్వాసనతో కమీషన్ దార్లకి, సిబ్బందికి వివిధ రకాల రుగ్మతలతో ఆస్పత్రి పాలవుతున్న వైనం**









కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో ప్రసిద్ధి చెందిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు ముందుకు పడేనా.? రెండున్నర దశాబ్దాల చరిత్ర గలిగిన బోయిన్ పల్లి మార్కెట్ కనీస మౌలిక సౌకర్యాలు ఉన్నాయా అంటే హాస్యాస్పదమే. ఎక్కడ చూసినా బుదద,భారీగా చెత్తా,చెదారం,కంపు కొడుతున్న మూత్రశాలలు, మంచి నీటి సరఫరా విషయం అటకెక్కింది,ఇక రోడ్ల విషయానికి వస్తే భారీ వాహనాలు బ్రేక్ డ్యాన్స్ లు వేస్తున్నాయి.చిన్న చిన్న గుంతలు మూయలేని దౌర్భాగ్య పరిస్థితిలో మార్కెటింగ్ డిపార్ట్మెంట్ ఉందా అంటూ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఇక వీటికి తోడు ఆరు నాళ్ళు కష్టపడి పంట అమ్ముకుందాం అనుకుంటే పంటసెనుకాడ ఉన్నట్లు మార్కెట్లో కూడా పశువుల పరిషాన్ ఇంత అంతా కాదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అన్నదాతలు, లక్షలు ఖర్చు చేసి సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేస్తే వాళ్ళు మాత్రం విధులు మరిచి నిధుల వేటలో ఎక్కడెక్కడోతిరుగుతుంటారు.సగటున రోజుకు ఇరవై ఏడు వేల టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయని మార్కెట్ అధికారులు గణాంకాలు చెబుతున్నప్పటికి, మార్కెట్లో అసౌకర్యాలు చూసిన రైతులు మార్కెటింగ్ డిపార్ట్మెంట్ పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకమండలి కలిసి మార్కెట్ అభివృద్ధి పై ఫోకస్ చేస్తే బాగుంటుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు. మరో విషయం ఏమిటంటే నూతనంగా బాధ్యతలు చేపట్టిన "సోల్జర్స్ సెక్యూరిటీ ఏజెన్సీ"కూడా గతం వలే విధులు నిర్వహిస్తుంటే ఎం ప్రత్యేకత ఉంది అని అంటున్నారు కమీషన్ ఏజెంట్లు.గత గుత్తేదారు కన్న ఈ సెక్యూరిటీ ఏజెన్సీ ఎక్కువగానే టెండర్ సొంతం చేసుకున్నప్పటికి సేవలు మాత్రం అంతంతే.ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు విధి నిర్వహణలో ఉండే సెక్యూరిటీ సిబ్బంది.కేవలం మూడు గంటల మాత్రమే సేవలు అందిస్తూ పదకొండు గంటల తర్వాత చెల్లాచెదురుగా విడిపోయి ఫోన్లో మాట్లాడుతూ టైం పాస్ చేస్తుంటారు.వీరి పైన మార్కెట్ అధికారుల పరివేక్షన లేకపోవడంతో మరింత పేట్రేగిపోతున్నారని పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిహెచ్ఎంసి లో అవినీతి అక్రమాలను

# గాలికి వదిలేసారా.?

**మున్సిపల్ శాఖలో అవినీతి అక్రమాలను ముఖ్యమంత్రి సైతం ప్రక్షాళన చేయలేరా.?**

- **జిహెచ్ఎంసిలో 100% కాదు 1000% వరకు పెరిగిన అవినీతి, అక్రమాలు**
- **చిన్న స్థాయి ఉద్యోగి నుండి ఉన్నత అధికారి వరకు ప్రభుత్వ సొమ్ము భారీగా దోచుకుంటున్నారు**
- **ప్రభుత్వ శాఖలలో ఉద్యోగుల అవినీతితో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి ప్రభుత్వం అప్పలపాలవుతున్న వైనం**
- **రాష్ట్ర అప్పుల కోసం చెప్పుకునే ముఖ్యమంత్రి మరి అధికారుల అవినీతి కట్టడి చేస్తే అప్పుల బాధ తగ్గుతుందిగా**
- **ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత అవినీతి తగ్గుతది అనుకుంటే మరింత పెరిగింది ఏంటి**
- **ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి అక్రమాలపై ముఖ్యమంత్రి దృష్టి ఎందుకు దృష్టి సారించడం లేదు.?**
- **రేవంత్ రెడ్డి పాలలో అయిన మునిసిపల్ శాఖ అవినీతి మరకలు తుడిచేనా.?**
- **కమిషనర్ కు, ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాకుంటే ఎలా.?**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ లో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలకు జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు, ఉన్నత అధికారులు మద్దతు ఇస్తున్నారా.? జిహెచ్ఎంసి నియమ నిబంధనలను గాలికి వదిలేసి వచ్చిన ఫిర్యాదులను పక్కకు పెట్టేసి మరి ఏం విధులు నివసిస్తున్నారో ఉన్నత అధికారులకే తెలియాలి. ప్రభుత్వ నియమ నిబంధనలు తూచా తప్పకుండా అమలు చేయవలసిన అధికారులు, సిబ్బంది అవినీతి అక్రమాలు బహిరంగంగా చేయడం జరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేస్తూ ప్రభుత్వానికి రావలసిన కోట్ల డబ్బును సిబ్బంది, అధికారులు తమ జేబుల్లో నింపుకుంటున్నారన్న విషయం ప్రభుత్వానికి పాలకులకు తెలిసి కూడా ఎందుకు అవినీతి అక్రమాలను కట్టడి చేయలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం పాలకులు అవినీతిని అంతం చేస్తాం అక్రమాలను అస్సలు సహించం అంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోతలేదు. అవినీతి అక్రమాలపై ఐఏఎస్ స్థాయి అధికారులకు లిఖితపూర్వకంగా సాక్షాదా రాలతో ఫిర్యాదులు చేసిన స్పందన పూర్తిగా కరువైతుంది. ఇక ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రగతి భవన్ లో నిర్వహించే ప్రజా పాలన లో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం మరి ప్రజాపాలన ముఖ్యమంత్రి ప్రగతి భవన్లో నిర్వహించడం అధికారుల, ప్రజల కాలం వృధా తప్ప ఫలితం శూన్యమన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం ఎందుకోసం.? ప్రగతి భవన్ ప్రజా పాలలలో వస్తున్న ఫిర్యాదులు ఎన్ని.? పరిష్కరించిన ఫిర్యాదులు ఎన్ని.?




### మున్సిపల్ శాఖ అవినీతి, అక్రమాల పై ఇంత నిర్లక్ష్యం ఎందుకు.?

నగరాన్ని అందంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల అవసరాలను తీర్చవలసిన మున్సిపల్ శాఖ పూర్తిగా అవినీతిమయంమైపోయింది. నాసిరకం రోడ్లు అస్తవ్యస్తంగా పార్కుల నిర్వహణ, వెలిగి వెలగని వీధి దీపాలు, పారిశుద్ధ్య లోపంతో దర్శనమిస్తున్న రోడ్లు ఇలా మున్సిపల్ లో ఉన్న ప్రతి విభాగంలో అధికారుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం, అవినీతి, అక్రమాలు స్పష్టంగా కనిపించిన పట్టించుకునే నాథుడు లేడు. మన రాష్ట్రంలోనే నెంబర్ వన్ అవినీతి అడ్డా ఏందంటే మున్సిపల్ శాఖ అనే సమాధానం ప్రజల నుండి వస్తున్న దీని ప్రక్షాళనలకు పాలకులు నడుము బిగించకపోవడం విడ్డూరంగా మారింది. ప్రస్తుతం మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి వద్దనే ఉంది దానితో అవినీతి మరింత పెరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాక్షాత్ ముఖ్యమంత్రి నిర్వహించే మున్సిపల్ శాఖలో అవినీతి పూర్తిగా తగ్గాలి కానీ ఇంతింత రెట్టింపుతో భారీగా పెరిగింది ఏంటి. చిన్న స్థాయి ఉద్యోగి నుండి ఉన్నత అధికారి వరకు అవినీతి అక్రమాలు చేస్తూ వందల కోట్ల డబ్బు సంపాదించారంటే దీనికి వైఫల్యం ప్రభుత్వమే పాలకులదే. జిహెచ్ఎంసిలో విజిలెన్స్ విభాగం ఉండి వృధా విజిలెన్స్ అంటేనే అవినీతి అక్రమాలను కట్టడి చేసేది కానీ జిహెచ్ఎంసి లో విజిలెన్స్ పేరుకు మాత్రమే మిగిలిపోయింది. అందులో ఉన్న సిబ్బంది కూడా నామమాత్రపు విధుల నిర్వహణ వాస్తవానికి చెప్పాలంటే జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ నిబద్ధతతో విధులు నిర్వహిస్తే జిహెచ్ఎంసిని కట్టడి చేయడం పెద్ద కష్టమేమి కాదు. కానీ జోనల్ కమిషనర్ల, కమిషనర్ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం తో అవినీతి, అక్రమాలు విచ్చలవిడిగా పెరిగిపోయి, ప్రభుత్వానికె సవాల్ విసిరే స్థాయికి చేరాయి అంటే అర్థం చేసుకోవచ్చు పరిస్థితి ఎంత స్థాయికి ఉందో. 100% అవినీతి కాదు జిహెచ్ఎంసి లో ఉంది 1000% అవినీతి అని ప్రతి అధికారికి, పాలకులకు తెలిసిన చర్యలు మాత్రం శూన్యం ప్రస్తుతం 27 మున్సిపాలిటీలని జిహెచ్ఎంసి లో విలీనం చేశారు. మరి దానితో జిహెచ్ఎంసి పరిధి పెరిగింది ఇలాగే అక్రమ నిర్మాణాలు ఇష్ట రాజ్యాంగ పెరిగితే ఇదే పరిస్థితి నెలకొంటే భవిష్యత్తులో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. ఈ సంక్షోభాన్ని కట్టడి చేయాలంటే మున్సిపల్ శాఖలో సిబ్బంది, అధికారులు పట్ల ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతాన్ని పరిరక్షిస్తారో లేక దాని కర్మ అని అలాగే వదిలేసి భవిష్యత్తు నాశనానికి కారణమవుతారో వేచి చూడాలి.

# అయోధ్య జెండాపై పాక్ విమర్శలు

**- భారత్ ఘాటు కౌంటర్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అయోధ్య రామమందిరం ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనడంపై పాకిస్థాన్ చేసిన విమర్శలను భారత్ ఖండించింది. మైనారిటీల పట్ల హింస, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన సుదీర్ఘ చరిత్ర పాకిస్థాన్‌కు ఉందని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ విమర్శించారు. పాకిస్థాన్ ఇతర దేశాల గురించి ఆలోచించకుండా తమ దేశంలోని సమస్యలపై దృష్టి సారిస్తే బాగుంటుందని సూచించారు. పాకిస్థాన్ చేసిన విమర్శలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని పూర్తిగా తిరస్కరిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మైనారిటీలను అణిచివేసే చరిత్ర కలిగిన దేశానికి ఇతరులకు ఉపదేశాలు ఇచ్చే నైతిక హక్కు లేదని దుయ్యబట్టారు. కపట ఉపన్యాసాలు ఇవ్వడానికి బదులు అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుకోవాలని హితవు పలికారు.అయోధ్యలో భారీస్థాయిలో నిర్మించిన రామాలయం పనులు పూర్తయిన సందర్భంగా ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పుతో నాణ్యమైన వస్త్రంతో తయారైన పతకాన్ని 161 అడుగుల ఆలయ శిఖరంపై ఎగురవేశారు. అయితే, ఈ కాషాయ జెండాను మోదీ ఎగురవేయడంపై పాకిస్థాన్ విమర్శలు చేసింది. ఈ చర్య భారత్‌లో మైనారిటీ వర్గంపై ఒత్తిడి పెంచడానికి, ముస్లిం వారసత్వాన్ని తుడిచిపెట్టే చర్యగా అభివర్ణించింది. 16వ శతాబ్దపు బాబ్రీ మసీదు స్థానంలో రామాలయం నిర్మించినట్లు పేర్కొంది.

# హసీనా అప్పగింతపై

# స్పందించిన భారత్

**- బంగ్లాదేశ్ నుంచి అభ్యర్థన అందిందని వెల్లడి**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అభ్యర్థనపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ అభ్యర్థన తమకు అందిందని, ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తున్నామని బుధవారం వెల్లడించింది. న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా ఈ పరిశీలన జరుగుతుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వారపు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. “అవును, మాకు అభ్యర్థన అందింది. దానిని మా న్యాయ, చట్టపరమైన ప్రక్రియల ప్రకారం పరిశీలిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. ఆ దేశ ప్రజల ప్రయోజనాలకు మేం కట్టుబడి ఉన్నాం” అని ఆయన పేర్కొన్నారు.2024 జులైలో జరిగిన నిరసనలకు సంబంధించి మానవతా వ్యతిరేక నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసీటీ) షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పు తర్వాత ఆమెను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఇదే కేసులో హసీనా మాజీ సహాయకుడు, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణశిక్ష పడగా, అప్రూవర్‌గా మారిన మాజీ ఐజీపీ చౌదరి అబ్దుల్లా అల్-మామున్‌కు ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. ఈ తీర్పుపై షేక్ హసీనా తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ట్రైబ్యునల్ కీలుబొమ్మలా పనిచేస్తోందని, ఇది కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు. “మధ్యంతర ప్రభుత్వంలోని తీవ్రవాద శక్తులు నన్ను, నా అవామీ లీగ్ పార్టీని రాజకీయంగా అంతం చేసేందుకు ఈ కుట్ర పన్నాయి. మహ్మద్ యూనస్ అస్తవ్యస్త పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కపట నాటకానికి తెరతీశారు” అని ఆమె ఒక ప్రకటనలో దుయ్యబట్టారు.

# నేను వాకింగ్‌కు వెళ్లి

# ఇబ్బందిపడ్డాను

**- ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సీజే**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలోని వాయు కాలుష్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ కాలుష్యం వల్ల తాను కూడా ఇబ్బందిపడ్డానని తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం ఇటీవల నిత్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం తాను గంటసేపు వాకింగ్‌కు వెళ్లానని, ఆ సమయంలో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే కోర్టు ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటీవల వాయు నాణ్యత సూచీలు దారుణంగా పడిపోయాయని, కాలుష్య తీవ్రత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో 60 ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ వ్యాఖ్యలతో ఏకీభవించారు. అరవై ఏళ్ల వయస్సులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, తాను కూడా ఇబ్బందిపడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588